# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 76 | విశాఖపట్నం | 16-12-2025 మంగళవారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 76 | VISAKHAPATNAM | 16-12-2025 TUESDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



**రిపోర్టర్లు కావలెను**

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934



Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram





## కంచే చేను మేసినట్టు.. ఇంటి దొంగలే


# అసలు పిసలు దొంగలు!


- అనకాపల్లి జిల్లా కలెక్టర్ కె కుచ్చి టోపీ పెట్టిన రెవెన్యూ అధికారులు
- కలెక్టర్‌నే మోసం చేసిన దేవరాపల్లి రెవెన్యూ
- ప్రభుత్వ భూమిని కాజేసిన భూ బకాసురుడికి పాస్ బుక్ లు ఇస్తారా!
- మోడల్ స్కూల్ వస్తే ఎక్కడ పెట్టారు.. స్పోర్ట్స్ స్కూల్ వస్తే అది ఎక్కడ ఉంది
- డిగ్రీ కాలేజ్ వస్తే అది ఏమి చేశారు
- నవోదయ స్కూల్ రెండున్నర సంవత్సరాల నడిస్తే, దేవరాపల్లి నుంచి కొమ్మాదికి ఎట్లా వెళ్ళిపోయింది
- ఇక్కడ ప్రజలు అమాయకులని, వాళ్లకి ఏమీ తెలియదని ప్రభుత్వ భూములు ఉన్న లేవు అని మసిపూసి మారేడు కాయ చేసిన భూ కబ్జాదారుడు తో పాటు రెవెన్యూ అధికారులు ఉదాసినాత ఎక్కడ ఉంది
- రెవెన్యూ అధికారులు అండతో దేవరాపల్లి మండలంలో కోట్లాది రూపాయలు ప్రభుత్వ భూమిని దోచుకున్న భూదొంగ
- రెవెన్యూ రికార్డులో లేని భూములకు పాస్ బుక్ లా రెవెన్యూ రికార్డులు లేని భూములకు తప్పుడు రికార్డ్‌లు సృష్టించి కోర్టు కేసులా,విడ్డూరంగా లేదు
- ప్రభుత్వాలకు, అధికారులకు ప్రజలు అంటే భయం లేదా
- కోర్టు వివాదంలో ఉన్న భూములకు ఫారం3 అనుమతులు సిగ్గులేదు రెవిన్యూ అధికారులకు!!!
- లంచాలకి మంచాలు ఎక్కుతున్న రెవెన్యూ అధికారులు
- సాక్షాత్తు గౌరవ జిల్లా కలెక్టర్ ని బురిడీ కొట్టించిన దేవరాపల్లి రెవిన్యూ అధికారులు
- సర్వే నెంబర్ 280/1, 281/1, 281/2 అవి ప్రభుత్వ భూములుఅని,చిన్న పిల్లోడు కూడా చెప్తాడు కదా..... రెవిన్యూ అధికారులకు తెలియదా
- ఆనాడు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం భూములు అని చెప్పి స్వాధీనం చేసుకోమనిచెప్పితే, దేవరాపల్లి ఎమ్మార్వో అధికారులు ముడుపులు తీసుకొని భూభాకాసురుడికి అండగా ఉంటారా.
- మీ తీరు మార్చు కోరా,అదేనండి దేవరాపల్లి రెవెన్యూ అధికారుల కోసమే చెప్తున్నాం
- కళ్ళ ముందు సాక్ష్యాలు ఉన్న, మొద్దు నిద్రలో రెవిన్యూ అధికారులు
- ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పితే ప్రభుత్వం భూమిలీకి పాస్ బుక్కులు ఇచ్చేస్తారా!!
- ఒక రైతుగా, రైతు భూమి మీద పాస్ బుక్కులు కావాలంటే లక్షలాది రూపాయలు లంచాల అడుక్కుంటున్న రెవిన్యూ అధికారులు
- ప్రభుత్వ భూమికి తప్పుడు రికార్డులు సృష్టించి పాస్ బుక్కులు ఇవ్వడానికి భూ బకాసురుడు దగ్గర ఎన్నిలక్షలు తీసుకున్నారు ఎమ్మార్వో గారు
- ఆలెక్కలన్నీ తేల్చాలి.. ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకోవాలి
- ప్రభుత్వం భూములపై తప్పుడు కేసులు, హైకోర్టుకి వెళ్లి భూమి నాది అని కేసులు వేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలి
- దీనికి మోక్షం ఎప్పుడో రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ తేల్చాలి
- స్పోర్ట్స్ స్కూల్ వస్తే ప్రభుత్వ భూములు లేదని వెనక పంపించేసిన అధికారులు, భూ బకాసురుడు
- మోడల్ స్కూల్ వస్తే దేవరాపల్లి మండలంలో అసలు ప్రభుత్వ భూములే లేవు అని భూ బకాసురుడుతో కలిపి అధికారులు చెప్పేశారంట..
- నవోదయ స్కూలు రెండున్నర సంవత్సరాల పాటు దేవరాపల్లి మండలంలో రెంట్ కట్టి నడిపితే దానికి కూడా ప్రభుత్వ భూములు లేదు అని , కొమ్మాదికి పంపించిన ఘనుడే భూబకాసుడు, మేజర్ పంచాయతీ అసలు సిసల దొంగ
- డిగ్రీ కాలేజ్ వస్తే అది ఎక్కడ పెట్టావు , అదేనండి ఇక్కడ పిల్లలు చదువుకోకూడదని.. చదివితే నా అవినీతి బాగోతాలు బయటపెతారనే భయంతో డిగ్రీ కాలేజ్ కూడా రానియ్యకుండా చేసినటువంటి దుర్మార్గుడు
- ఏమి చేయాలి ఇట్లాంటి వారిని.ఆర్‌టిఐ కార్యకర్త గగ్గోలు పెడుతున్నాడంట..
- ఈ రాక్షసుల నుంచి, భూ బకాసురుల నుంచి, మన భవిష్యత్తు మనమే మన తలరాతను మార్చుకుందాం , మన హక్కుల్ని మనం సాధించుకుందాం, మన బ్రతుకులు మనం కాపాడుకుందాం
- ప్రభుత్వ భూములనీ కాపాడి మేజర్ పంచాయతీ నుండి, దేవరాపల్లి మండలాన్ని కాపాడుకుందాం... రండి లేవండి బిచ్చం మెత్తుకుని రెవెన్యూ అధికారులకి ముడుపులిచ్చి ప్రభుత్వ భూములు కాపాడుకుందాం....
- మొద్దు నిద్రలో రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ భూములు పరిరక్షణలో పూర్తిగా విఫలం
- రెవెన్యూ రికార్డుల్లో లేని భూములకు పాస్ బుక్కులు
- రెవెన్యూ రికార్డుల్లో లేని భూములకు తప్పు రికార్డులు సృష్టించి కోర్టు కేసులు
- కోర్టు వివాదాంలో ఉన్న భూములకు ఫారం 3 అనుమతులు
- కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం
- జిల్లా కలెక్టర్ ను మభ్య పెడుతున్న క్రింది స్తాయి రెవెన్యూ అధికారులు

**(పతాకం మేజర్ న్యూస్)**

అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి రెవెన్యూ సర్వే నెంబరు 280/1- 281/1- 281/2 లో గల ప్రభుత్వ భూములు పరి రక్షణలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం మాయ్యారని, కోర్టు వివాదాములో ఉన్న ప్రభుత్వ భూములకు ఫారం 3 ఇచ్చారని అసలు రెవెన్యూ రికార్డుల్లో లేని భూములకు పాస్ బుక్కులు ఇచ్చారని,, రెవెన్యూ లేని భూములకు తప్పుడు రికార్డులు స్రుష్టించి కోర్టుకు వెళ్ళడానికి రెవెన్యూ అదికారులు సహకారాన్ని అందించారని స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లో రెవెన్యూ అదికారులు పని చేస్తున్నారని కోర్టు తీర్పులను రెవెన్యూ అధికారులు పూర్తిగా విస్మరించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దేవరాపల్లి మండల రెవెన్యూ సర్వే నెంబర్లు 280/1-281/1-281/2 లో గల భూములు అన్ని (ఎస్ఎఫ్ఏ) మరియు ప్రభుత్వ రెవెన్యూ రికార్డులు ప్రకారం ప్రభుత్వ భూములుగా నమోదు అయ్యి ఉన్నాయని వీటిని ఇతర ప్రాంతాలకు చేందిన కోంత మంది రెవెన్యూ రికార్డుల్లో ఉన్న 281/2 గల భూమి సుమారుగా 6-88 ఎకారాలను 281/2 ఏ అని తప్పుడు రికార్డులు స్రుష్టించి అన్యా క్రాంతం చేసి పామ్ ఆయిల్ తోటలు వేసెసారని తెలిపారు దీంతో పాటు సర్వే నెంబరు 280/1,లో 3-63 ఎకారాలు భూమిని క్షేత్రియ దేవి సింగ్ అను వ్యక్తికి అసైన్డ్ చేయగా అ భూమిని కూడా అన్యాక్రాంతం చేసి పామ్ ఆయిల్ తోటలు వేసెసారని అన్నారు దింతో పాటు 281/1 గల భూములు కూడా ప్రభుత్వ భూములు అయ్యి ఉన్నవని తెలిపారు విటి అన్నింటిని అక్ర మించుకోని సాగు చేసు కుంటున్నారని తెలిపారు,గతంలో అనేక సార్లు పిర్యాదులు చేసిన సందర్భంగా, తేదీ 5/2/2013 లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దర్యాప్తులో ఈ భూములు అన్ని ప్రభుత్వ భూములు అని నిగ్గు తెల్చి ప్రభుత్వ స్వాధీనం లో ఉంచారని అన్నారు. దీంతో ఈ భూములు ఆక్రమించిన యాజమాని చోడవరం మున్సిపల్ సివిల్ జడ్జి కోర్టును అశ్రమించగా దీనికి అప్పటి తహాశీల్దార్ కౌంటర్ పిటిషన్ వేసారని తెలిపారు కోర్టును అశ్రమించిన వ్యక్తి కోర్టుకు సక్రమంగా హాజరు కానందున తేదీ,4/12/2017 కేసు కోట్టి వేయడం జరిగిందని తెలిపారు దింతో తను మరలా గౌరవ హై కోర్టును ఆశ్రమించడం జరిగిందన్నారు నాటి నుండి ఈ భూములు అన్ని ప్రభుత్వ, రెవెన్యూ అధికారులు స్వాధీనంలో విఆర్వో పర్య వేక్షణలో ఉన్నాయని తెలిపారు. అయిన్పటికి అయిల్ పామ్ పంటను కటింగ్ చేయగా తేదీ14/10/2012 న రెవెన్యూ అధికారులు,స్వాధీనం చేసుకుని వేలం పాట వేసి వచ్చిన డబ్బులను ప్రభుత్వ ఖజానాకు జమ చేసారని తెలిపారు, ప్రస్తుతం రెవెన్యూ అధికారులు పర్య వేక్షణ లోపం వల్లను,భూ ఆక్రమణ దారుడు ఎదెచ్చగా ఫామ్ అయిల్ పంటలను ప్రతి నేలకు రెండు సార్లు కటింగ్ చేసి తీసుకు పోతున్నారని తెలిపారు దింతో పాటు నూత నంగా గెస్ట్ హాస్ నిర్మాణం కూడా జరుగు తుందని ఇంత జరుగు తున్న,ఈభూములు కోర్టు వివావాదంలో ఉన్న ప్రభుత్వ భూములు రెవెన్యూ అధికారులు రక్షించక పోవడం అన్యాయా మన్నారు, అదికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రభుత్వ భూములకు, భూముల్లో ఉన్న అన్ని రకాలు పంటలకు వెంటనే రక్షణ కల్పించి గెస్ట్ హాస్ నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కోరారు పేదవాడు సెంటు భూములో గుడిసె వేసుకుంటే తీసెస్తున్న రెవెన్యూ అధికారులు కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు,జిల్లా కలెక్టర్ ను క్రిందిస్తాయి అదికారులు మభ్యపెడుతున్నారు స్థానిక ఎమ్మెల్యే చేతుల్లో కీలు బోమ్మలాగ పూర్తిగా రెవెన్యూ యంత్రాంగం మారి పోయారని తెలిపారు అసలు రెవెన్యూ రికార్డుల్లో లేని భూములకు పాస్ బుక్కులు ఇచ్చి ఫారం 3 కూడా ఇచ్చేసిన ఘనులు దేవరాపల్లి రెవెన్యూ అధికారులని తెలిపారు ఇప్పటికైనా చేసిన తప్పులు సరి చేసుకుని ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని సిపిఎం, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.







పతాకం న్యూస్ APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## మత్తు వలదురా!

నగరాలకే కాకుండా, చిన్నచిన్న పట్టణాలు, గ్రామాలకూ పాకుతోంది. ఇది సమాజానికి భయానక సంకేతం. చదువుల ఒత్తిడి, స్నేహితుల ప్రభావం, కొత్త అనుభవాలపై ఆసక్తి, కుటుంబాలలో అననుకూల వాతావరణం, సోషల్ మీడియాలో మాదక ద్రవ్యాలను ఆకర్షణీయంగా, హీరోయిజంతో చూపించడం వంటి అనేక కారణాలు పిల్లలను ఈ తోవలోకి నెడుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. సరదాతోనో, ఒత్తిడికి తలొగ్గో చేసే చిన్న తప్పుశౌ% వారి జీవితాన్ని, భవిష్యత్తును బలికోరుతున్నది. స్కూల్ గేట్ల దగ్గర, ఆటస్థలాల్లో, వీధి మలుపుల్లో 'ఫన్' పేరిట మొదలై అలవాటుగా మారిపోతోంది. స్కూలు బ్యాగుల్లో, పెన్సిల్ బాక్సుల్లో చిన్న చిన్న గంజాయి ప్యాకెట్లను దాచుకునే దశకు పిల్లలు చేరుతున్నారు. చవకగా దొరికే గంజాయి, చాక్లెట్‌లు, టాబ్లెట్లు, ఇంజక్షన్ల రూపంలో ఇచ్చే కెమికల్ మత్తు చిన్నారుల భవితను చిదిమేస్తోంది.

ఢిల్లీలోని ఎయిమ్స్ నిర్వహించిన ఒక దేశవ్యాప్త సర్వే% భారతీయ పాఠశాలల్లో దాగి ఉన్న మాదక ద్రవ్యాల తీవ్రతను బట్టబయలు చేసింది. 11-12 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు కూడా మాదకద్రవ్యాలకు బానిసలౌతున్నారు. ఇటీవల 'నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియా'లో ప్రచురితమైన ఈ అధ్యయనంశౌ%వివిధ ప్రాంతాలలో మాదకద్రవ్య వినియోగాన్ని సమగ్రంగా పరిశీలించింది. మొదట సరదా కోసం చేసుకునే ఈ అలవాటుశౌ%జీవితాంతం ఒక వ్యసనంగా మారుతోందని ఈ సర్వే హెచ్చరించింది. 'నేషనల్ డ్రగ్ డిపెండెన్స్ ట్రీట్‌మెంట్ సెంటర్'కు చెందిన డాక్టర్ అంజు ధావన్ నేతృత్వంలో జరిగిన ఈ పరిశోధనలో, ఢిల్లీ, బెంగళూరు, ముంబై, లక్నో, చండీగఢ్, హైదరాబాద్, ఇంఫాల్, జమ్మూ, దిబ్రూఘర్, రాంచీలోని పట్టణ ప్రభుత్వ, ప్రైవేట్, గ్రామీణ పాఠశాలల్లోని 8, 9, 11, 12 తరగతులకు చెందిన 5,920 మంది విద్యార్థులను ప్రశ్నించారు. 15.1 శాతం మంది తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారి ఏదోక మత్తు పదార్థాన్ని ఉపయోగించినట్లు తేలింది. బాలికల్లో సైతం వీటి వాడకం పెరుగుతోంది, తరచుగా ఎదురయ్యే మానసిక క్షోభకు పరిష్కారంగా ఈ మత్తును ఎంచుకుంటున్నారు. '95 శాతం మంది విద్యార్థులు మాదకద్రవ్యాలు హానికరమని నమ్ముతున్నప్పటికీశౌ% సులభంగా లభ్యం కావడం, కుటుంబ కలహాలు, చదువులో ఒత్తిడి వంటి కారణాలు విద్యార్థులను ఆ వైపునకు పురిగొల్పుతున్నట్లు మానసిక నిపుణులు డాక్టర్ విక్రమ్ భగత్ నొక్కిచెబుతున్నారు.

గతంలో గంజాయి వినియోగం యువతలోనే ఎక్కువగా వుండేది. అంతర్జాతీయ వ్యాపారంగా పరిఢవిల్లుతోన్న డ్రగ్ మాఫియా దృష్టి స్కూలు పిల్లలపై పడటంతో, అదో పెద్ద మార్కెట్‌గా మారింది. ప్రభుత్వాలు కూడా మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తుండటంతో దాని వినియోగానికి అడ్డూ ఆపూ లేకుండా పోతోంది. దేశవ్యాప్తంగా 26 శాతం మంది ప్రజలు మత్తు పదార్థాలు లేనిదే, తమ దైనందిన కార్యక్రమాలు నిర్వహించలేక పోతున్నారని అంచనా. మత్తు పదార్థాలు చేస్తున్న సామాజిక విధ్వంసాన్ని నిరోధించడానికి ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఈ రోజు మనం మౌనంగా వుంటే, ఆ మౌనం మన పిల్లల భవిష్యత్తును మింగేస్తుంది. ఎయిమ్స్ అధ్యయనం చెబుతోన్న మరో భయంకర నిజం ఏమిటంటే 'మత్తుకు అలవాటు పడిన పిల్లల్లో తక్కువ శాతం మందికి మాత్రమే చికిత్స, కౌన్సెలింగ్ అందుతోంది. ఎక్కువ మంది సమస్య కనిపించినా పరిష్కారం వైపు నడవడంలేదు. పాఠశాలల్లో, ఇంటి దగ్గర సరైన నియంత్రణ లేకపోవడం, పిల్లలు మత్తుకు బానిసలవుతున్నా.. కౌన్సెలింగ్ వ్యవస్థ లేకపోవడం, ఉన్నా సరిగా పనిచేయకపోవడం వంటివి ప్రభుత్వ వైఫల్యమే. పిల్లలను కోల్పోయిన సమాజానికి భవిష్యత్ వుండదు. మాదక ద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, సమాజం మత్తు వదిలించేందుకు సన్నద్ధం కావాలి. చీకటిని నిందించడం మాత్రమే కాదుశౌ% ఆ చీకటిని రూపుమాపే జ్యోతిని వెలిగించడం కూడా మన పనే.

## ఏఐ వాడకంలో మూడో స్థానంలో భారత్




**అమరావతి, పతాకం న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరిగిపోయింది. ఏఐ ప్రతి రంగాన్ని శాసిస్తోంది. మానవ మేథస్సుకు కూడా అంతుచిక్కని అనేక క్లిష్టమైన సమస్యలను ఏఐ క్షణాల్లోనే పరిష్కరిస్తోంది. అనేక సవాళ్లకు సులువైన మార్గాలను చూపిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేవలం ఓ సాంకేతికత మాత్రమే కాకుండా ఇంట్లో ఓ భాగంగా.. మానవ దినచర్యలో ఓ భాగంగా మారిపోయింది. అలాగే ప్రపంచ దేశాల ఆర్థిక ప్రగతిని, ఆర్థిక వ్యవస్థలో ఏఐ కీలకంగా మారింది. మరి ఏఐ వినియోగంలో ఏ దేశం టాప్ లో ఉందో తెలుసా..? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియో గించడంలో ప్రపంచ దేశాలు పోటీ పడుతున్నాయి. ప్రతి రంగంలో ఏఐ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుం టోంది. అయితే ఇటీవల స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ టూల్ ఓ పరిశోధన చేపట్టింది. ఈ పరిశోధనకు సంబంధించిన కీలక విషయాలను వెల్లడించింది. ఈ నివేదిక ఆధారంగా ఏఐ వినియోగంలో తొలి స్థానంలో అమెరికా ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో చైనా ఉంది. ఇక భారత్ మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఏఐ వినియోగం భారత్‌లో గణనీయంగా పెరుగుతున్నట్లు నివేదిక స్పష్టం చేసింది. అయితే పరిశోధన, అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ విధానాలు .. తదితర అనేక కీలక అంశాలను విశ్లేషించి స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ ఈ ర్యాంకులను క్రోడీకరించింది. ఏఐ వినియోగంలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడో స్థానంలో నిలవడం శుభపరిణామంగా చెప్పవచ్చు. అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భారత్ ఎప్పుడూ ముందుంటుంది అనడానికి ఈ నివేదిక నిదర్శనంగా చెప్పవచ్చు. ఏఐ వినియోగంలో యూకే, జపాన్, జర్మనీ వంటి దేశాలను భారత్.. అధిగమించడం విశేషం. ఇక ప్రపంచవ్యాప్తంగా గతేడాదితో పోలిస్తే.. 2025 లో ఏఐ వినియోగం గణనీయంగా పెరిగింది. అమెరికా ఏఐ అభివృద్ధి, పరిశోధనలో ప్రపంచంలోకెల్లా మొదటి స్థానంలో దూసుకెళ్తోంది. అమెరికాను ఎలాగైనా అధిగమించాలని చైనా పోటీ పడుతోంది. ఇక ప్రపంచవ్యాప్తంగా 87 శాతం కంపెనీలు ఏఐను తమ వ్యాపార ప్రణాళికల్లో ప్రధాన ప్రాధాన్యంగా గుర్తించినట్లు స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ టూల్ తన పరిశోధనలో వెల్లడించింది. మొత్తంగా 76 శాతం సంస్థలు కనీసం ఒక విభాగంలో ఏఐను వాడుతున్నట్లు స్పష్టమైంది. ఇక భారత్ లో ఏఐను బ్యాంకింగ్, ఈ- కామర్స్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది.

## కెఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి టౌన్, పతాకం న్యూస్:** అనకాపల్లి కాకతాంబ నగర్ లో పైసా మాస్టర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కె ఎస్ ఆర్ స్పోర్ట్స్ అకాడమీ ని ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం ఎక్కడ ఉంటే అన్ని అక్కడే ఉంటాయని, ఆరోగ్యం లేని సమాజం దేనికి కూడా పనిచేసే సమాజం కాదని, మనం అందరం ఆరోగ్యాన్ని కాపాడుకునే అవసరం ఎంతైనా ఉందని, ఆ ఆరోగ్యం క్రీడలు ఆడటం ద్వారా పెంపొందించుకోవచ్చని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల్ని విద్యతో పాటు క్రీడలు ఆడే విధంగా ప్రోత్సహించాలని తద్వారా శారీరిక ధృవత్వమే కాకుండా మానసిక దృఢత్వం కూడా పెంపొందించుకోవచ్చని అన్నారు. క్రీడలు ఆడడం ద్వారా వ్యక్తిల మధ్య స్నేహభావం కలుగుతుందని తద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించేకునే అవకాశం ఉందని, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలంటే క్రీడలకు ఎక్కువ ఇవ్వాలని అన్నారు. పిల్లల్లో ఉన్న టాలెంట్ ని వెలుగు తీయాలని తద్వారా దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉంటారని అన్నారు. అలా వెలుగు తీయడం వల్లే ఈరోజు ఒలింపిక్స్ లోని అలాగే క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లోని చిన్న వయసులో నుంచి గుర్తింపుని తెచ్చుకునే విధంగా రాణిస్తున్నారని అలాగే అంద బాలికలు క్రికెట్ టీం వరల్డ్ లో బెస్ట్ టీం గా గుర్తింపబడిందని అన్నారు. అనకాపల్లి ప్రాంతాన్ని క్రీడలకు యోగాకి గుర్తింపు తెచ్చే విధంగా తీర్చిదిద్దుతానని, ప్రతి స్కూల్లో యోగా అభ్యాసం చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కేసర్ స్పోర్ట్స్ అకాడమీ పెట్టడం వలన పిల్లల్ని నైపుణ్యాన్ని బయటకి వెలుగు తీసే విధంగా ఉంటుందని అంటూ, దీనికి కృషి చేస్తున్న పైసా మాస్టర్ కి అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## నరసాపురం-చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం



**నరసాపురం, పతాకం న్యూస్:** నరసాపురం- చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సోమవారం నుండి ప్రారంభమైంది. నరసాపురం స్టేషన్ నుంచి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ జెండా ఊపి రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు, బొమ్మిడి నాయకర్, బలిశెట్టి, ఇతర అధికారులు పాల్గొన్నారు. చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయలుదేరే 'వందేభారత్' రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 11.40కి చేరుతోంది. ఇకపై ఈ రైలు గుడివాడ, భీమవరం మీదుగా నరసాపురం వరకు సర్వీసులందించనుంది.

## తిరుమలలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



**అమరావతి, పతాకం న్యూస్:** తిరుమలలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు చేశారు. సామాన్యభక్తులు ఉచిత వసతి పొందే పీఏసిలలో చైర్మన్ తనిఖీలు చేశారు. లాకర్లు, కళ్యాణకట్ట, భోజనశాలలో క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. సౌకర్యాలపై భక్తుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో త్వరలో మరింత అత్యాధునిక సౌకర్యాలతో టీటీడీ పీఏసిలను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వైకుంఠద్వార దర్శనాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయని తెలిపారు. మొదటి మూడురోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకన్లు కేటాయించామని పేర్కొన్నారు. మిగతా 7 రోజులు సామాన్యభక్తులు ఎలాంటి టోకన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దృష్టి పెట్టమని తెలిపారు. రేపు 50 అజెండా అంశాలపై పాలకమండలి సమావేశం జరగనుందని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాలలో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానని అన్నారు. ఇటీవల 9 కోట్ల రూపాయలు దాత విరాళంగా అందజేశారని తెలిపారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో టీటీడీ స్వయంగా దివ్యవృక్షాల పెంచాలను భావిస్తుందని, పలమనేరులోని టీటీడీ గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించామని తెలిపారు. దివ్యవృక్షాల ప్రాజెక్టు పై రేపు జరగబోయే పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఏడు నెలలకు అవసరాలకు సరిపడా బ్లేడులను ప్రముఖ బ్లేడు తయారీ సంస్థ 17వ తేదీ విరాళంగా అందజేయనున్నారని తెలిపారు.

## మూడు దేశాల్లో పర్యటించనున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ప్రధాని మోడీ జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 15-16 దేశాల్లో జోర్డాన్, 16-17 తేదీల్లో ఇథియోపియో, 17-18 తేదీల్లో ఒమన్ దేశాల్లో మోడీ పర్యటించనున్నారు. కాగా, జోర్డాన్ - భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జోర్డాన్ రాజు ఆహ్వానం మేరకు నేడు, రేపు మోడీ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో జోర్డాన్ రాజు అబ్దుల్లా 2 ఇబ్న్ అల్ హుస్సేన్‌తో మోడీ ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ప్రాంతీయ అభివృద్ధిపై ఇరు నేతలు చర్చించుకోనున్నారు.

## "వైజాగ్‌కు వరల్డ్ ఛాంపియన్లు వస్తున్నారు"... మంత్రి నారా లోకేశ్ పోస్టుతో సర్వత్రా ఆసక్తి



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, త్వరలో విశాఖపట్నానికి ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారని వెల్లడించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా వైజాగ్ ప్రజల్లో తీవ్ర కుతూహలం నెలకొంది. "వైజాగ్... సిద్ధంగా ఉండు. ఈ నెలలోనే ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారు. వారెవరో ఎవరైనా ఊహించగలరా?" అంటూ లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ చిన్న పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. వస్తున్నది క్రీడా రంగానికి చెందినవారా, లేక టెక్నాలజీ లేదా వ్యాపార రంగంలోని దిగ్గజాలా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వెల్లడించే లోకేశ్, ఇలా సస్పెన్స్ క్రియేట్ చేస్తూ పోస్ట్ పెట్టడంతో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. విశాఖను అంతర్జాతీయంగా మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకే ఈ కార్యక్రమం అని పలువురు భావిస్తున్నారు. ఆ ప్రపంచ ఛాంపియన్లు ఎవరు, వారు ఏ రంగంలో నిష్ణాతులు అనే వివరాలు తెలియాలంటే మంత్రి నుంచి రాబోయే అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందే.

## ముంబైలో ఇద్దరు టెర్రరిస్టులను అరెస్టు చేసిన పంజాబ్ పోలీసులు

**ముంబై, పతాకం న్యూస్:** ముంబైలో గ్యాంగ్‌స్టర్ నుంచి ఉగ్రవాదులుగా మారిన ఇద్దరిని... పంజాబ్ పోలీసులు, కేంద్ర సంస్థల సమన్వయంతో అరెస్టు చేశారు. వారికి నిషేధిత ఉగ్రవాద సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బీకేఐ)తో సంబంధాలున్నట్లు గుర్తించామని, వారిని అరెస్టు చేశామని డీజీపీ గౌరవ్ యాదవ్ వెల్లడించారు. అరెస్టు చేసిన వారిని గురుదాస్‌పూర్‌లోని వెరోక్ నివాసి సాజన్ మాసిహ్, అమృత్‌సర్‌లోని లాహెూరి గేట్ నివాసి సుఖ్‌దేవ్ కుమార్ అలియాస్ మునీష్ బేడీగా గుర్తించారు.నిందితులిద్దరికీ నేర చరిత్ర ఉందని డీజీపీ తెలిపారు.

# రోలుగుంట పీఏసీఎస్ కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం




**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం రోలుగుంట పిఎసిఎస్ కేంద్రంలో చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోలుగుంట పిఎ సీఎస్ పరిధిలో ఉన్న గ్రామాలలో రైతులు ధాన్యం చేతికి వచ్చిన తర్వాత ఎక్కడ అమ్మాలి అనే ఇబ్బంది కలగకుండా స్థానికంగా రోలుగుంట పిఎసిఎస్ లో ఈ కేంద్రాన్ని ప్రారంభించామని, కోత కోసిన 48 గంటల నుంచి ఏడు రోజుల్లోపు ఎప్పుడైనా కేంద్రానికి ధాన్యం తీసుకురావచ్చని రైతులు కొనుగోలు విషయంలో మధ్యవర్తుల్ని, దళారుల్ని నమ్మి మోసపోకుండా ప్రభుత్వమే ఈ యొక్క కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ప్రెసిడెంట్ బాబు నాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు చంద్ర, రోలుగుంట ఎంపీటీసీ రామకృష్ణ, మాజీ టిడిపి అధ్యక్షులు చంద్రమౌళి, సెక్రటరీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళలకు పూర్వవైభవం తేవాలి: స్పీకర్ అయ్యన్న



**గొలుగొండ, పతాకం న్యూస్:** మన ప్రాంతానికి గర్వకారణమైన హస్త కళలను సంరక్షిస్తూ,వాటిని రాబో యే తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి చింతకా యల అయ్యన్నపాత్రుడు అన్నారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మం డలం కృష్ణదేవిపేటలో ఆదివారం కేంద్ర రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న హస్తకళాకా రులకు ఉచిత పనిముట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ అయ్యన్న పాత్రుడు 50 మంది హస్తకళాకారు లకు సుమారు రూ.5 లక్షల విలు వైన కార్పెంటరీ టూల్ కిట్లను (వుడ్ కార్వింగ్ పనిముట్లు) ఉచితంగా అందజేశారు. ఒక్కో కళాకారుడికి రూ.10,000 విలువైన ఆధునిక పనిముట్లు అందించడం ద్వారా వారి పనిలో నాణ్యత మరింత పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటికొప్పాక లక్క బొమ్మలకు ప్రపంచవ్యాప్తంగా విశేష గుర్తింపు ఉందని,కేవలం వస్తువుల తయారీతోనే కాకుండా,వాటికి సరైన మార్కెటింగ్ చేయడం కూడా అత్యంత అవసరమని అన్నారు. కళాకారులు విక్రయాల విషయంలో ఇబ్బందులు పడకుండా విశాఖపట్నంలోని లేపాక్షి వంటి సంస్థలతో అనుసంధానం చేసి, మార్కెట్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. యువత హస్తకళల పట్ల ఆసక్తి పెంచుకుని, ఆధునిక సాంకేతికతతో పాటు ఆన్‌లైన్ మార్కెటింగ్‌ను వినియోగించి,ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేంద్ర హస్తకళల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి, విశాఖపట్నం లేపాక్షి మేనేజర్ కార్తీక్,విజయవాడ లేపాక్షి ఫైనాన్స్ మేనేజర్ కుమార్,నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర,రాష్ట్ర అవార్డు గ్రహీత మరియు ఏటికొప్పాక లక్క బొమ్మల కళాకారుడు పెదపాటి శరత్,మాజీ జడ్పీటీసీ,మండల టీడీపీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్,మాజీ ఎంపీపీ అడిగర్ల నాని బాబు తదితర స్థానిక నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆపరేషన్ లంగ్స్



**హుకుంపేట, పతాకం న్యూస్:** నగరంలో రోడ్లు, ఫుట్‌పాత్‌లతోపాటు పార్కులను ఆక్రమించి ఏర్పాటుచేసిన దుకాణాలు, ఆక్రమణలను తొలగించేందుకు జీవీఎంసీ చేపడుతున్న ఆపరేషన్ లంగ్స్ 2.0 కొనసాగింది. జీవీఎంసీ పరిధిలోని ఎనిమిది జోన్లలో 319 ఆక్రమణలను టౌన్‌ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ం 336 ఆక్రమణలను తొలగించిన విషయం తెలిసిందే. ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ జరుగుతుందని సీసీపీ ప్రభాకరరావు తెలిపారు. ఆక్రమణల్లో ఉన్నవారు, ఫుట్‌పాత్‌లపై దుకాణాలను నడుపుతున్నవారు స్వచ్ఛందంగా వాటిని తొలగించుకోవాలని కోరారు.

## కోటవురట్ల విద్యార్థిని భగవద్గీత పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ

**కోటవురట్ల, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత పోటీల్లో కోటవురట్ల మండలాన్ని ప్రాతినిధ్యం వహించిన విద్యార్థిని పి. భువనేశ్వరి జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా ఆమె చదువుతున్న కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆమెను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపల్ భువనేశ్వరి ప్రశంసాపత్రం, భగవద్గీత గ్రంథం, మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కోటవురట్ల ప్రఖండ అధ్యక్షులు శ్రీనివాస శర్మ, కార్యదర్శి నక్కా సత్యనారాయణ, ఛత్రపతి శివాజీ హిందూ సేన అధ్యక్షులు నక్కా సత్యనారాయణ, కేతవరపు రమేష్, మళ్ళా రమణబాబు గారు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు భువనేశ్వరిని అభినందించారు. విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు భగవద్గీత స్ఫూర్తితో ఇలాంటి పోటీల ద్వారా యువత ఆధ్యాత్మిక దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.సిఎస్ సిబ్బంది, చుట్టుపక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు

## విశాఖలో జరిగే సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి





**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం మండలం వేముల పూడిలో 2025 డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని మిడ్‌డే మీల్ కార్మికులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. ప్రసన్న మాట్లాడుతూ, చారిత్రాత్మకమైన విశాఖపట్నంలో తొలిసారిగా ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. 2026 జనవరి 4న ఆర్కే బీచ్‌లో జరిగే బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ హాజరవుతారని పేర్కొన్నారు. మిడ్‌డే మీల్ కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, ప్రమాద బీమా, ఐడీ కార్డులు ఇవ్వాలని, మెనూ చార్జీలు పెంచి గ్యాస్ సరఫరా చేయాలని, 9-10 తరగతులకు కుకింగ్ చార్జీలు వర్తింపజేయాలని, భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డి. శివ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం




**హుకుంపేట, పతాకం న్యూస్:** హుకుంపేట మండల కేంద్రంలోని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ముఖ్య అతిథిగా హాజరై, తడిగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని తడిగిరి గ్రామం నుండి కే.చీడిపుట్టు మీదుగా బర్రెల బంధ గ్రామం వరకు 4.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నిధులతో రూ.5.50 కోట్లు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ, బీటీ రోడ్డు పనుల్లో నాలుగు కాలాలు మన్నికగా ఉండేలా నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించా లని, పనులను త్వరితగతిన చేపట్టి సాధ్యమైనంత తొందరగా ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హుకుంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ సమ్మిడి వెంకట పూర్ణిమ, కొంతిలి గ్రామ పంచాయతీ సర్పంచ్ రేగం రమేష్, వైసీపీ హుకుంపేట మండల అధ్యక్షులు పాంగి అనిల్, ఉపాధ్యక్షులు వెంకట్ రావు, హుకుంపేట మండల వైస్ ఎంపీపీ కొండల రావు, తడిగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ రంజిత్, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు మత్స్యలింగం, భవాని శంకర్, రామకృష్ణ, నీలకంఠం, విశ్వేశ్, థౌడన్న, కర్రన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే ట్రైబల్ వెల్ఫేర్ ఇంఛార్జి ఏఈ తుడుము బొంజు బాబు, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఏఈ సతీష్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులు హాజరయ్యారు.

## 'డుంబ్రిగూడ'లో రెడ్ క్రాస్ రక్తదాన శిబిరం విజయవంతం



**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** మండలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ స్వయంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి, ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.రక్తదానం మహాదానమని, ఒక్కొక్కరు రక్తదానం చేయడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని ఈ సందర్భంగా అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు పిలుపునిచ్చారు. మండలంలోని యువత, అధికారులు, స్థానికులు ఈ శిబిరంలో పాల్గొని ఉత్సాహం ప్రదర్శించారు.ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో రక్తదాన అవగాహనను పెంచడమే కాకుండా, అవసరమైన రోగులకు సమయానికి రక్తం అందేలా చేస్తాయి. రెడ్ క్రాస్ సొసైటీ ఇలాంటి శిబిరాలను నిరంతరం నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుంజలో ఉంటోంది.

## అనకాపల్లిలో 3 వేల ఎకరాల్లో బార్క్ భారీ క్యాంపస్... అణు పరిశోధనలకు కీలక కేంద్రంగా ఏపీ



**అనకాపల్లి, పతాకం న్యూస్:** భారత అణుశక్తి రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశంలో అణు శాస్త్ర పరిశోధనలు, ఆధునిక రియాక్టర్ టెక్నాలజీలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. అనకాపల్లి జిల్లాలో సుమారు 3,000 ఎకరాల విస్తీర్ణంలో ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 1,200 హెక్టార్లకు పైగా రెవెన్యూ భూమిని సేకరించారు. దీనికి అదనంగా అవసరమైన 148.15 హెక్టార్ల అటవీ భూమిని బదలాయించేందుకు బార్క్ చేసిన ప్రతిపాదనకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలోని నిపుణుల కమిటీ ఇటీవల సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు ప్రణాళికలో ఈ అటవీ భూమి అత్యంత కీలకం కావడంతో, ఈ అనుమతితో పనులకు తొలి అడ్డంకి తొలగిపోయింది.దేశీయంగా అణు ఆవిష్కరణలు, స్వచ్ఛ ఇంధన వనరులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. అణు పరిశోధనలు, రియాక్టర్ల అభివృద్ధి, నూతన ఇంధన సాంకేతికతలలో బార్క్ విస్తరిస్తున్న పాత్రకు ఈ కొత్త క్యాంపస్ ఊతమిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే భారత్ స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల డిజైన్, అభివృద్ధి పనులను బార్క్ ప్రారంభించిందని కేంద్రం ఈ మధ్యే పార్లమెంటుకు తెలియజేసింది. మరోవైపు, రష్యాకు చెందిన రోసటామ్‌తో కలిసి చిన్న, పెద్ద అణు విద్యుత్ ప్రాజెక్టులపై సహకారం కోసం భారత అణుశక్తి విభాగం చర్చలు జరుపుతోంది.

## అరకు ఘాట్‌లో హెల్మెట్ ధరించిన వారికి పూల సత్కారం చేసిన సీఐ ఎల్. హిమగిరి,ఎస్ఐ జి. గోపాలరావు




**అరకులోయ, పతాకం న్యూస్:** ఇటీవల అరకు ఘాట్ రోడ్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మరణించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గత వారం రోజుల్లో మూడు ప్రమాదాలు సంభవించడం ఆందోళన కలిగించింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని అరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. హిమగిరి, సబ్-ఇన్‌స్పెక్టర్ జి. గోపాలరావు నేతృత్వంలో వినూత్న ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.వాహనాల తనిఖీలో భాగంగా హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధిస్తూనే, హెల్మెట్ వేసుకున్న వాహనదారులను పూల బొకేలతో సత్కరించారు. వాహనంలో ప్రయాణికులు కూడా హెల్మెట్ ధరించి ఉంటే వారినీ సంతోష పరచడం ద్వారా సానుకూల స్ఫూర్తిని నింపారు.ఘాట్ రోడ్లలో పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో హెవీ వెహికల్స్‌తో పాటు చిన్న వాహనాలు కూడా రాకుండా నిషేధం విధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రతి వాహనదారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెరిగి, ప్రమాదాలు తగ్గుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

## 'జాతీయ స్థాయి టూఫాన్ గేమ్స్'లో డుంబ్రిగూడ కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ



**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** కె.సి. మహీంద్ర ఎడ్యుకేషన్ ట్రస్ట్ , నంది ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రాజెక్ట్ నాన్హీ కాలి 3.0 కార్యక్రమం ద్వారా అండర్ ప్రివిలేజ్డ్ బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో అవకాశాలు కల్పిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్వహించిన టూఫాన్ గేమ్స్ (అథ్లెటిక్స్ ఈవెంట్స్)లో ఎంతోమంది బాలికలు పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటున్నారు.ఈ టూఫాన్ గేమ్స్ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు, చివరకు జాతీయ స్థాయి వరకు జరుగుతాయి. ఈ క్రమంలో భాగంగా మండల కేంద్రంలోని డుంబ్రిగూడ కేజీబీవీ పాఠశాల 9వ తరగతి చదువుతున్న కోనేపు చిన్నారి, వంతాల దేవి జిల్లా స్థాయి టూఫాన్ గేమ్స్‌లో అద్భుత ప్రదర్శన చేసి ఎంపికై, జాతీయ స్థాయి టూఫాన్ గేమ్స్ లో అర్హత సాధించారు.వీరిద్దరి విజయం నాన్హీ కాలి ప్రాజెక్ట్ లక్ష్యాలైన బాలికల సాధికారత, ఆత్మవిశ్వాసం మరియు హోలిస్టిక్ డెవలప్‌మెంట్‌ను ప్రతిబింబిస్తోంది. ఈ చిన్నారుల కృషి ఈ విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కె.భవాని, నాంది ఫౌండేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జ్యోతి, నాంది స్కిల్ అసోసియేట్ సిహెచ్ హిమబిందు, కేజీబీవీ ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.టూఫాన్ గేమ్స్‌లో పాల్గొన్న బాలికలు ఇలాంటి విజయాలు మరిన్ని బాలికలకు ప్రేరణ కలిగించి, సమాజంలో లింగ సమానత్వాన్ని పెంపొందిస్తాయి.

# కాలువ పూడ్చి.. ప్లాట్లుగా మలిచి



**విజయనగరం, పతాకం న్యూస్:** ఉత్తరాంధ్రకు చెందిన రాష్ట్ర మంత్రి అండదండలతో ఎటోర్ సిటీ అనే రియల్ఎస్టేట్ సంస్థ ఏకంగా ఓ సాగునీటి ప్రాజెక్టు కాలువను ఆక్రమించి వెంచర్ ఏర్పాటు చేసింది. అంతటితో ఆగలేదు ఆ సాగునీటి ప్రాజెక్టుకు చెందిన పది ఎకరాల మిగులు భూములను కూడా ఆక్రమించుకుంది. దీంతో 1400 ఎకరాలకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారింది. 50 గిరిజన కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయి. విజయనగరం జిల్లా మెంటాడ మండలం, అల్లూరి జిల్లా అనంతగిరి సరిహద్దులో సుమారు మూడు వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో గుర్ల గెడ్డ సాగునీటి ప్రాజెక్టును 2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం రూ.4.28 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టింది. 90 శాతం పనులు పూర్తయినప్పటికీ అటవీ శాఖ అభ్యంతరాల వల్ల మిగతా పనులు నిలిచిపోయాయి. ఈ సంగతి కాస్త అటుంచితే 1400 ఎకరాలకు సాగునీరందించే ఎడమ కాలువకు ఆనుకుని ఎటోర్ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు కొంత భూమి ఉంది. ఏడాది క్రితం ఆ యజమాని ఈ కాలువను ఆక్రమించి కొబ్బరి మొక్కలు నాటారు. తాజాగా ఆ మొక్కలను తొలగించి వెంచర్ వేశాడు. దీంతో, ఈ కాలువ జలాశయానికి 300 మీటర్ల వరకు ఉన్న అక్విడెక్టు నిలిచిపోతుంది. ఫలితంగా మెంటాడ మండలంలోని చీపురువలస, వానిజ, గుర్ల, తమ్మిరాజుపేట, పిట్టాడ, కుపానాయుడు వలస, అనంతగిరి మండల పరిధిలోని రొంపిల్లి, కరకవలస, తదితర గ్రామాలకు సాగునీరు అందే పరిస్థితి లేదు. మరోవైపు ప్రాజెక్టుకు ఆనుకుని ఉన్న సుమారు పది ఎకరాల మిగులు భూముల్లో అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ పరిధిలోని రొంపల్లి, కరకవలస గ్రామాలకు చెందిన గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందేవారు. ఈ భూమిపై కూడా ఎటోర్ సంస్థ కళ్లు పడ్డాయి. ఇటీవలే వీరిని ఇక్కడి నుంచి ఖాళీ చేయించి బుల్డోజర్లతో చదువును చేయించింది. ఈ నేపథ్యంలో కరకవలస గిరిజనులు పలు విషయాలు తెలియజేసినట్లు సమాచారం. 'చాన్నాళ్లుగా అక్కడే వరి, అలసందర్లు, కందులు, బబ్బర్లు ఇతర పంటలు సాగుచేసేవాళ్లుం. ఈ మధ్యకాలంలో ఖాళీచేసి వెళ్లపోమన్నారు' అంటూ బాధితురాలు గన్ని చిట్టెమ్మ, అర్జపు పోలమ్మ అనే గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. 'మమ్మల్ని కొండపైకి వెళ్లిపోమంటున్నారు' అంటూ మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు.

# నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి




**విజయనగరం, పతాకం న్యూస్:** జిందాల్ యాజ మాన్యం నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నేరవేర్చి శంకుస్థాపన కార్యక్రమాలు చేయాలని ఏపీరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ కోరారు. బొడ్డవరలో 184వరోజు జిందాల్ నిర్వాసితుల నిరసన దీక్షలో వారికి మద్దతుగా పాల్గొన్ని జగన్ మాట్లాడుతూ బొడ్డవరలో 18 ఏళ్ల కిందట జిందాల్ కంపెనీకు భూములు సేకరించారని అప్పుడు భూములు కోల్పోయిన వారికి సదరు సంస్థ యాజమాన్యం ఎన్నో వాగ్దా నాలు లిఖితపూర్వకంగా ఇచ్చి నేడు మోసంచేసిందని ఆరోపించారు.

# జిల్లా కలెక్టర్ హాస్టల్లో ఒక రాత్రి బస ఏర్పాటు చేయాలి



**రావికమతం, పతాకం న్యూస్:** రావికమతం మండలం లోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో డిసెంబర్ 8 న పాలికి స్నేహ (7), సేదరి మంగ (9)ఇద్దరూ ఆదివాసి కొందు గిరిజన విద్యార్థులపై కోతులు దాడి చేయడం జరిగింది. దీనికి భయభ్రాంతులను పిల్లలు ఇంటికి వెళ్లిపోవడంతో వారిని సోమవారం స్కూల్ కి హాస్టల్ కి జాయిన్ చేయడం జరిగింది. సంక్షేమ అధికారి హాస్టల్లో ఉన్న తుప్పలన్ని నరికి వేశారు. భారీ వృక్షాలైన నేరేడు మర్రి చెట్లు తొలగించాలంటే ఫారెస్ట్ పర్మిషన్ ఉండాలని వాటిని నరక్కుంట వదిలేశారు. అధికారులు అనుమతుంటే గాని తీయడానికి వీలుపడలేదని సంక్షేమ అధికారి తెలియజేశారు. తక్షణమే భారీ చెట్లు తొలగించాలని. కోతుల్ని నిర్మూలన చేయాలని. ఒకరోజు జిల్లా కలెక్టర్ హాస్టల్లో బస ఏర్పాటు చేయాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రావికమతం తాహసిల్దార్ అంబేద్కర్ కి వినతి పత్రం అందజేశారు. నేటికీ వారం రోజులైనా సంఘటన జరిగి ఇతర జిల్లా స్థాయి అధికారులు ఎవరూ సందర్శించలేదు. ఏఎస్డబ్ల్యూఓ మాత్రమే స్వయాన హాస్టల్ ని సందర్శించారు. నేటికీ డిపిఓ గాని ఫారెస్ట్ అధికారులు పంచాయతీ అధికారి ఎవరు కూడా సందర్శించలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గిరిజన విద్యార్థులను కోతులు బారి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి తల్లిదండ్రులు పాంగి భాస్కరరావు, మర్రి రాము, పాంగి రమేష్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. గోవిందరావు, గిరిజన సంఘం నాయకులు కిలో సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలి



**మాడుగుల, పతాకం న్యూస్:** విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిస్తూ అనకాపల్లి జిల్లా మాడుగుల మండల కేంద్రంలోని బస్ కాంప్లెక్స్ వద్ద సోమవారం సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఇరట నరసింహమూర్తి,కే. భవానీ మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించబడనున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో 1970 మే 30న కలకత్తాలో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సిఐటియు ఆవిర్భవించింద ్నారు. ఐక్యత,పోరాటం అనే నినాదంతో శ్రమజీవులు, కార్మిక వర్గం హక్కుల కోసం రాజీలేని ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ఏకైక సంఘం సిఐటియు మాత్రమేనని పేర్కొన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర సిఐటియుకే దక్కిందన్నారు. ప్రస్తుతం ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ,సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా,కార్మిక వ్యతిరేక లేబర్ కోడుల్ని రద్దు చేయాలంటూ సిఐటియు నిరంతరం పోరాడుతోందన్నారు. ఎనిమిది గంటల పని హక్కు సాధన కోసం ఎర్రజెండా అండగా,సోషలిజం లక్ష్యంగా సిఐటియు పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే మహాసభలను కార్మికులు, శ్రమజీవులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# రైతుల సమస్యలు, పరిష్కరాలు, కార్యచరణ ప్రణాళిక



**చోడవరం, పతాకం న్యూస్ :** మన ఫ్యాక్టరీ రైతులు మరియు కార్మికుల సమస్యల మీద చర్చించుటకు మరియు వాటి పరిష్కారం కోసం తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళిక నిమిత్తం భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ వారి ప్రతినిధి వర్గాన్ని గోవాడ పంపించి రైతుల మరియు కార్మికుల సమస్యలు, తిరిగి ఫ్యాక్టరీ తిరగడానికి తీసుకోవలసిన చర్యల కోసం సుదీర్ఘముగా చర్చించడం జరిగింది. సభ్య రైతుల నించి సేకరించిన 7,000 పైబడి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని చోడవరం కోపరేటివ్ షుగర్స్ షేర్ హెూల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంటా సన్యాసినాయుడు ఆ పార్టీ ప్రతినిధులు నరసింహం కోన గురవయ్య, బాలాజీ లకు అందచేసి ఈ సమస్య వలన సుమారుగా రెండు లక్షల మంది ప్రత్యక్షంగా పరోక్షంగా చోడవరం మాడుగుల నియోజక వర్గాల పరిధిలో ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా గత సీజనుల్లో రైతులు సప్లయి చేసిన చెరకు పేమెంట్లు సుమారుగా రూ. 30 కోట్లు చెల్లించక పోవడం వలన అదే విధంగా కార్మికులకు చెల్లించవలసిన సుమారు ఏడు కోట్లు చెల్లించక పోవడం వలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. అదే విధంగా రానున్న సీజనుల్లో అయిన క్రషింగ్ జరిగేలాగా ఫ్యాక్టరీ మిషనరీ కి పూర్తి స్థాయిలో రిపేర్లు చేయించి, రైతులకు గతంలో మాదిరిగా ఉచితంగా దవ్వ, ఎరువులు సప్లై చేసి చెరకు సాగును ప్రోత్సాహించాలని ప్రభుత్వం పై వత్తిడి తేవాలని కోరడం జరిగింది. ఈ సమావేశం లో రైతులు మరియు కార్మిక నాయకుడు భాస్కర రావు, రామారావు, వెంకట రమణ,రామకృష్ణ రాజు, శ్రీను, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొనడం జరిగింది.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



**కొయ్యూరు, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం కొయ్యూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయిలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామ/వార్డు సచివాలయాల నుంచి వివిధ శాఖలకు చెందిన ఫంక్షనరీలు హాజరయ్యారు. ఈ శిక్షణలో భాగంగా రేపటి నుంచి ప్రారంభం కానున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే%-2025 (ఖఖీూ%) పై సవివరంగా అవగాహన కల్పించారు. ఈ సర్వేను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆధార్ ఆధారిత 100 శాతం ఈ-కేవైసీతో వ్యక్తిగతం మరియు కుటుంబ స్థాయి వివరాలను సేకరించనున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సక్రమంగా చేరేందుకు, ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీకి,అలాగే భవిష్యత్‌లో అమలయ్యే అన్ని సంక్షేమ పథకాలు మరియు సేవలకు ఈ సర్వే డేటానే ప్రామాణికంగా తీసుకుంటారని అధికారులు వివరించారు. పీఎం కిసాన్, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగస్తుల పిల్లలకు అందించే అన్ని రకాల సర్టిఫికెట్లు కూడా ఈ డేటా ఆధారంగానే జారీ చేస్తారని తెలిపారు. అందువల్ల సర్వేకు వచ్చిన ఉద్యోగులకు అవసరమైన వివరాలు ప్రజలు తప్పనిసరిగా అందించి సహకరించాలని సూచించారు. సర్వేలో ఆధార్, మొబైల్ నంబర్, విద్య,ఉపాధి, ఆదాయం,ఆస్తులు,గృహ వివరాలు, సామాజిక మరియు కుటుంబ మ్యాపింగ్‌కు సంబంధించిన సమాచారం సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సర్వే జనవరి 12వ తేదీతో ముగియనుందన వెల్లడించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ బాలమురళి కృష్ణ, గ్రామ/వార్డు సచివాలయాల శాఖ కొయ్యూరు మండల డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొని సర్వే నిర్వహణపై సూచనలు అందించారు.

# పొట్టి శ్రీరాములు స్మారక కార్యక్రమం

**కొయ్యూరు, పతాకం న్యూస్:** భాషా రాష్ట్రాల ఆవిర్భావానికి మార్గదర్శకుడైన అమరవీరుడు పొట్టి శ్రీరాములు స్మారకార్థంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మర్రిపాలెంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుధా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని చరిత్ర విభాగ అధ్యాపకురాలు జె.భువనేశ్వరి దేవి సమన్వయ కర్తగా వ్యవహరించారు,ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మహానీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజకీయ శాస్త్ర విభాగ అధ్యాపకులు ఎస్.వెంకట రమణ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష భారత రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందని తెలిపారు.

# గొలుగొండ మండలంలో ఘనంగా దైవసేవకుల ఐక్య క్రిస్మస్ వేడుకలు



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలంలో దైవసేవ కుల ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బ్రదర్ సంజీవ్ వాడపల్లి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాడేరుకు చెందిన హెూలీ ఫైర్ ప్రాపర్టీకల్ ట్రైబల్ మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవరెండ్ ఎల్. స్టీవెన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన రెవరెండ్ ఎల్. స్టీవెన్ దేవుడు లోకాన్ని ప్రేమించి, మానవుల పాపాల నుండి విముక్తి కలిగించి మోక్ష మార్గంలో నడిపిం చేందుకు తన ఏకైక కుమారుడైన యేసుక్రీస్తును బలిగా అర్పించాడని గుర్తుచేశారు. పాపాత్ములైన మానవులు నరకాగ్ని నుండి తప్పించుకోవాలంటే యేసుక్రీస్తు మార్గమే ఏకైక దారి అని, అందరూ ఆ మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాస్టర్ ఎమ్.యెషయా ఏర్పాటు చేసిన ప్రేమ విందులో అందరూ పాల్గొన్నారు. అలాగే, పాస్టరమ్మలకు చీరలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్.స్పర్జన్ రాజు,గౌరవ అధ్యక్షులు జాన్ బాబు, కోర్ కమిటీ ప్రెసిడెంట్ యు.ప్రసాద్,పాస్టర్ జాన్ పీటర్,పాస్టర్ అబ్రహం,పాస్టర్ ఎమ్.యెషయా,పాస్టర్ ఎమ్. పీటర్,పాస్టర్ బర్నబాస్, పాస్టర్ ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లేరుగుడ్డివలసలో తాగునీటి కష్టాలు



**గొలుగొండ, పతాకం న్యూస్:** పుల్లేరుగుడ్డివలసలో గిరిజనులు తాగునీటికి అగచాట్లకు గురవు తున్నారు. గ్రామంలో తాగునీటి పథకం మోటారు పాడవ్వడంతో తాగునీటి కోసం గడిగెడ్డకు వెళ్లి నీటిని బిందెలతో తీసుకురావాల్సివస్తోందని మహిళలు వాపోతున్నారు. పదిరోజులుగా మోటారు పాడవ్వడం తాగునీటిసరఫరా కావడం లేదని వారువాపోయారు. తాగునీరు,ఇతర అవసరాల కోసం సమీపంలో ఉన్న గడిగెడ్డనుంచి నీటిని తుప్పలు, డొంకలు దాటుకుని మోసుకురావల్సివస్తోందని పలువురు గ్రామస్థులు వాపోతున్నారు.

# పల్స్ పోలియో విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలి




**అనకాపల్లి టౌన్, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా టాస్క్ ఫోర్స్ (పల్స్ పోలియో) పల్స్ పోలియో విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఎం. హైమావతి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 21వ తేదీన జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 100 శాతం పోలియో కవరేజ్ సాధించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచిస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో 5 సంవత్సరాల లోపు పిల్లలు మొత్తం 1,97,810 మంది ఉన్నారని, పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు 1,446 బూత్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ సత్యనారాయణ, డిసిహచ్ఎస్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మార్చి 18న చలో ఢిల్లీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లుకు వ్యతిరేకంగా మార్చి 18న చలో ఢిల్లీ చేపట్టనున్నట్లు నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ (ఎన్‌సిసిఒఇఇఇ) వెల్లడించింది. ఈ కార్యక్రమం తరువాత కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ ప్రయత్నాలను వెనక్కి తీసుకోకపోయినా, ముసాయిదా విద్యుత్ (సవరణ) బిల్లును ఉపసంహరించుకోకపోయినా విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు దేశవ్యాప్త సమ్మెకు దిగవలసి వస్తుందని హెచ్చరించింది. ఆదివారం నాడిక్కడ సిఐటియు కేంద్ర కార్యాలయం (బిటి రణదివే భవన్)లో విద్యుత్ రంగానికి సంబంధించిన ప్రధాన భాగస్వాములైన ఉద్యోగులు, వినియోగదారుల మధ్య విస్తృత ఐక్యతను, సమన్వయ చర్యలను నిర్మించడంతో విద్యుత్ హక్కును, మన దేశ ఇంధన భద్రతను పరిరక్షించడం కోసం సమావేశం జరిగింది. దర్శన్‌పాల్ సింగ్, మోహన్ శర్మ, విద్యా సాగర్ గిరి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఎన్‌సిసిఇఇఇ, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) జాతీయ నాయకత్వం పాల్గొన్నారు. దేశంలోని కార్మికులు, రైతాంగంపై జరుగుతున్న దాడులను ఈ సమావేశం తీవ్రంగా పరిగణించింది. విద్యుత్ ప్రైవేటీకరణ, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటరింగ్, ముసాయిదా విద్యుత్ (సవరణ) బిల్లుపై చర్చ జరిగింది. పూర్వాంచల్, దక్షిణాంచల్ విద్యుత్ వితరణ నిగమ్ లిమిటెడ్‌లను ప్రైవేటీకరించడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న మొండి ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో అణుశక్తి చట్టం, సివిల్ లిబర్టీ ఆఫ్ న్యూక్లియర్ డమేజ్ చట్టానికి సవరణల బిల్లులను ప్రభుత్వం తీసుకొచ్చే అవకాశ ఉందని సమావేశంలో చర్చించారు. ఈ బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెడితే ఎన్‌సిసిఒఇఇఇ, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదిక, ఎస్‌కెఎం దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించాయి. విద్యుత్ ప్రైవేటీకరణకు, ముసాయిదా విద్యుత్ (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా జనవరి-ఫిబ్రవరి నెలల్లో దేశవ్యాప్తంగా భారీ సదస్సులు, ర్యాలీలతో కూడిన ఉమ్మడి ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఎన్‌సిసిఒఇఇఇ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు మార్చి 18న ఢిల్లీకి మార్చ్ నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని అన్ని కార్మిక, రైతు సంఘాలకు ఎన్‌సిసిఒఇఇఇ విజ్ఞప్తి చేసింది.

## రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు



**విజయనగరం, పతాకం న్యూస్:** జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు ఎస్పీ దామోదర్ తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ నగరంలోని 80 ప్రాంతాల్లో 400 మంది పోలీసులతో వాహన తనిఖీలు చేపట్టారు. వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వాహన పత్రాలు సరిగా లేని వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ తనిఖీల్లో ఇద్దరు డీఎస్పీలు, 12 మంది సీఐలు, 33 మంది ఎస్‌ఐలతో పాటు 350 మంది సిబ్బందిని వినియోగించామన్నారు. వాహన పత్రాలు సక్రమంగా ఉన్నదీ లేనిదీ గుర్తించి, పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు మార్పులు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలను కూడా సీజ్ చేస్తామన్నారు. రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపిన సుమారు 50 మందికి జైలు శిక్ష వి?ధించే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ఈతనిఖీల్లో డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లేరు గ్రామాల ప్రజల అండగా ఉంటాం



**కొల్లేరు, పతాకం న్యూస్:** కొల్లేరు గ్రామాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుం దని ఎవ్వరూ అధైర్యపడవద్దని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. తోకలపల్లి గ్రామంలో సామాజిక భవ నం వద్ద జరిగిన ఏడు గ్రామాలకు చెందిన ప్రజలు కొల్లేరు భూములలో సాగు నిమిత్తం రైతులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి పార్థసారథి హాజరయ్యారు. ఎ మ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడు తూ కొల్లేరు అన్‌సర్వే భూములల్లో ఎన్నో సంవత్సరాల నుంచి స్థానిక ప్రజలు సొసైటీలుగా ఏర్పడి దాళ్వా వరిసాగు చేసుకొంటారని, దీనివల్ల పర్యావరణానికి ఎటువంటి హనీ జరగదని, కావు న మంత్రి ప్రజలకు భరోసా ఇచ్చి సాంప్రదాయ సాగుకు అనుమతించాలని కోరారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ కొల్లేరు తీరంలో 72 గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్ళుగా సాగుమీద ఆధారపడుతున్నారని, పర్యా వరణ ఇబ్బందికలగ కుండా వరిసాగు చేసు కొనేలా చూడాలని కోరారు. రాష్ట్ర వడ్డీ కార్పొ రేషన్ చైర్మెన్ ఘంటసాల వెంకటలక్ష్మీ మాట్లా డారు. అంతకుముందు స్థానికులు సైదు నాగ రాజు, బలే కొండలరావు, గణసల ఆదినారాయణ, ఘంటసాల మహాలక్ష్మిరాజు తదితరులు మాట్లా డుతూ ఎన్నో ఏళ్లుగా తాతల కాలం నుంచి సాంప్రదాయ వ్యవసాయం చేసుకొంటున్నామని తమకు ఇదే జీవనాధారమని వేడుకొన్నారు. రైతుల ఆవేదన విన్న మంత్రి సారథి మాట్లా డుతూ రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని, సీఎం చంద్రబాబును కలసి సమస్య పరిష్క రిస్తామన్నారు. కార్యక్రమంలో ఫారెస్టు శాఖ అధికారి మోహినీ విజయలక్ష్మీ, గంగారత్నం, సర్పంచ్ గణసల కృష్ణకుమారి, బలే ధనంజయ పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు!



**విజయనగరం, పతాకం న్యూస్:** జిల్లాలో అక్రమార్కులు నదులను కొల్లగొడుతున్నారు. ఇసుకు తవ్వి అమ్ముకుంటున్నారు. చివరకు నదుల సమీపంలో ఉండే శ్మశానవాటికలను సైతం విడిచిపెట్టడం లేదు. ఇటీవల నెల్లిమర్ల మండలంలో మృతదేహానికి అంత్యక్రియలు చేసే చోట యంత్రాలతో ఇసుక తరలించారు. దీంతో అతి కష్టమ్మీద బంధువులు అంత్యక్రియలు పూర్తిచేశారు. అక్కడా ఇక్కడా అన్న తేడా లేదు. అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. చంపావతి, నాగావళి, సువర్ణముఖి, గోస్తానీ నదులతో పాటు చిన్నపాటి కాలువల్లో లభ్యమయ్యే ఇసుకను సైతం విడిచిపెట్టడం లేదు. ఇటీవల మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు నదుల్లో ఇసుక చేరింది. దీంతో ఇసుకాసురులు తోడుకోవడం మొదలుపెట్టారు.

జిల్లాలో అన్ని నదుల్లో ఇసుక తరలింపు నిరంతర ప్రక్రియగా సాగుతోంది. నాటు, టైరుబండ్లతో ఇసుక తరలించడం, ఒకచోట పోగులు వేయడం.. రాత్రిపూట వాహనాల్లో తరలించుకుపోవడం పరిపాటిగా మారింది. నెల్లిమర్ల సమీపంలో రోడ్డు, రైల్వేవంతెన, తాగునీటి ట్యాంకులు, ఊటబావుల సమీపంలోనే ఇసుక తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకునే స్థితిలో లేరు. వాస్తవానికి వీటికి 5 కిలోమీటర్ల వరకూ ఇసుక తవ్వకాలు నిషేధం. కానీ కూతవేటు దూరంలోనే తవ్వి తరలించుకుపోతున్నారు.

జిల్లాలో చీపురుపల్లి, నెల్లిమర్ల నియోజకవర్గాల మీదుగా చంపావతి నది ప్రవహిస్తోంది. అక్రమార్కులు నదీతీర గ్రామాల్లో యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారు. గుర్ల మండలంలోని నడుపూరు, భూపాలపురం, సీతారాంపురం, కోటగండ్రేడు ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు, రవాణా అధికంగా ఉంది. నెల్లిమర్లలోని ఫుట్‌బాల్ గ్రౌండ్ సమీపంలోని పూర్తిగా నదిని గుల్లచేశారు. బృందావన్ వ్యాలీ వెనుక భాగంలో ఊటబావుల దగ్గరే ఇసుక తవ్వకాలు చేపడుతుండడంతో అవి ధ్వంసమవుతున్నాయి. నీలంరాజుపేట సమీపంలో భారీ డంపుగా నిల్వచేసి విక్రయిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. జగ్గరాజుపేట వద్ద కూడా అదే పరిస్థితి. మొయిద నారాయణపట్నం సమీపంలో వంతెన పిల్లర్ల చుట్టూ ఉన్న ఇసుకను సైతం తోడేస్తున్నారు. భోగాపురం మండలంలోని కోటభోగాపురం, పూసపాటిరేగ మండలం రెల్లివలస, డెంకాడ మండలం నాతవలస, చొల్లంగిపేట ప్రాంతాల్లో తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి.

ఎస్.కోట నియోజకవర్గంలో గోస్తనీ నదికి సైతం ఇసుకాసురుల బాధ తప్పడం లేదు. ఎస్.కోట మండలం ధర్మవరం, మామిడిపల్లి ఊటబావుల వద్ద తవ్వకాలు సాగుతున్నాయి. జామి మండలం భీమసింగి వద్ద రికార్డు స్థాయిలో తవ్వకాలు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో ఇసుక తవ్వకాలు చేపట్టి తరలిస్తున్నారు. కొండంపేట సమీపంలో వేకువజామున పెద్ద ఎత్తున తవ్వకాలు చేపడుతున్నారు. తెల్లవారక మునుపే పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ప్రతిరోజూ ఇసుకను తరలించుకుపోతున్నారు. సమీప తోటల్లో ఇసుకను నిల్వ చేసి విజయనగరం తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

నాగావళి నదిలోనూ ఇదే పరిస్థితి. రాజాం నియోజకవర్గాల పరిధిలోని వంగర, రేగిడి ఆమదావలస, సంతకవిటి మండలాల్లో నాగావళి నది ప్రవహిస్తోంది. అయితే ప్రతి గ్రామం వద్ద ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్టు ఆరోపణలున్నాయి. రేగిడి మండలం సంకిలికి కూతవేటు దూరంలో వంతెన సమీపంలోనే తవ్వకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సమీపంలోనే రాజాం పట్టణానికి సంబంధించి తాగునీటి పథకాలు ఉన్నాయి. వంతెనతో పాటు ఈ పథకాల చెంతనే ఇసుక తోడేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్రకు పరిమితం అవుతోందన్న విమర్శలున్నాయి.

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఇసుక పాలసీని మార్చింది. ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెచ్చింది. అయితే ప్రస్తుతం గృహనిర్మాణం జోరుగా సాగుతోంది. గతంలో వైసీపీ హయాంలో లారీ ఇసుక లోడు రూ.30 వేలు దాటింది. కానీ ఇప్పుడు ఇసుక విధానం మార్చడంతో కేవలం రవాణా చార్జీల రూపంలో వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకూ దూరం బట్టి వసూలు చేస్తున్నారు. అయితే విజయనగరం, విశాఖలో ఇసుక అవసరాల కోసం ఉచిత ఇసుక విధానాన్ని సైతం మార్చేస్తున్నారు కొందరు అక్రమార్కులు. జిల్లా నుంచి ప్రతిరోజూ వందలాది లారీ లోడ్లు ఇసుక తరలుతోంది. ప్రభుత్వ లక్ష్యానికి గండిపడుతుండగా.. జిల్లా అవసరాల మేరకు ఇసుక అందడం లేదు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

## తెలుగును వెలిగించిన చిరస్మరణీయులు బాపు: గజల్ శ్రీనివాస్

**గుంటూరు, పతాకం న్యూస్:** తెలుగువారు ఉన్నంతకాలం బాపు సినిమాలు, చిత్రాలు, కార్టూన్లు సజీవంగా ఉంటాయని సుప్రసిద్ధ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ అన్నారు. గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో బాపు-రమణ-బాలు కళాపీఠం, మల్లెతీగ సంయుక్త ఆధ్వర్యంలో బాపు జయంతి సందర్భంగా బాపు స్మారక పురస్కారాల సభ జరిగింది. సభలో సినీ దర్శకులు వర ముళ్లపూడి, చిత్రకారుడు అరసవల్లి గిరిధర్, కార్టూనిస్టు హరి వెంకటరమణకు బాపు స్మారక పురస్కారాలను సంస్థ అధినేత డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ అందజేశారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ బాపుతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన గజల్‌శ్రీనివాస్ మాట్లాడు తూ అందమైన స్త్రీని బాపు బొమ్మగా మనం ప్రశంసిస్తున్నామంటే అది బాపు చిత్రాలకున్న గొప్పతనమన్నారు. తెలుగు అమ్మ ఒడి భాష కావాలని, తెలుగును అధికార భాషకంటే ముందు మన మమకార భాషగా గుర్తించాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బాపు-రమణ-బాలు కళాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ బాపును స్మరించుకోవడం మన అదృష్టంగా భావించాలన్నారు. స్మరణ కూడా మరణాన్ని కొంతకాలం వాయిదా వేస్తుందన్నారు. సుప్రసిద్ధ రచయిత డాక్టర్ ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ బాపు సినిమాల్లోని కొన్ని ముఖ్య సన్నివేశాల్ని, పాటల్ని గుర్తు చేసి సభకుల్ని అలరించారు. బాపు ప్రతిభను తెలిపే సంగతుల్ని సాహితీ సమాఖ్య గుంటూరు కార్యదర్శి ఎస్‌విఎస్.లక్ష్మీనారాయణ గుర్తు చేశారు. మల్లెతీగ కలిమిశ్రీ మాట్లాడుతూ దర్శకుడిగా, చిత్రకారుడిగా, కార్టూనిస్టుగా సేవలందించి బాపు తన ప్రతిభను కళా సాంస్కృతిక సంపదను రేపటి తరాలకు దాచి ఉంచారని చెప్పారు.

# పారిశ్రామిక సంస్థలకు రాయితీలు



**అమరావతి, పతాకం న్యూస్:** పారిశ్రామిక పాలసీలో భాగంగా అనేక సంస్థలకు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పరిశ్రమలశాఖ, పర్యాటక శాఖలు శనివారం ఉత్తర్వులు జారీ చేశాయి. కొత్త పాలసీలోని ఎర్లీ బర్డ్ పథకం కింద కొన్ని సంస్థలకు పెట్టుబడి రాయితీలు ప్రకటించగా, మరికొన్ని సంస్థలకు ఉన్న రాయితీలను కొనసాగించాలని నిర్ణయించారు. మరికొన్ని సంస్థలకు భూ కేటాయింపులు కూడా చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రధానంగా బాపట్ల జిల్లాలోని వలపర్ల లో జెడ్ఆఐటి సంస్థ 198 కోట్లు పెట్టుబడితో ఏర్పాటుచేస్తున్న 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుకు ప్రోత్సాహకాన్ని కొ నసాగించాలని, కర్నూలు జిల్లాలోని గొండివర్ల పారిశ్రామిక వాడలో టిజివి స్రాక్ లిమిటెడ్ 1,216 కోట్ల ప్రాజెక్టుకు కూ డా ప్రోత్సాహకాల కొనసాగింపునకు ఉత్తర్వులు ఇచ్చారు. కృష్ణా జిల్లాలోని సురవరంలో వెంకటేశ్వర బయోటెక్ లిమిటెడ్ కు 30 శాతంతో పెట్టుబడి రాయితీగా 25.8 కోట్లు కేటాయించాలని, అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ ఫోటో వాల్టాం యిక్స్ లిమిటెడ్కు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని, ఏలూరు జిల్లాలోని రమణ్సింగ్ గ్లోబల్ ఫుడ్ పార్కు 20 శాతం పెట్టుబ డి రాయితీగా 30.5 కోట్లు ఇవ్వాలని, రేణిగుంటలో 305 కోట్ల పెట్టుబడితో ఉన్న మల్లాది డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ కు ప్రోత్సాహకాల కొనసాగించాలని నిర్ణయించారు. గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్సు ప్రోత్సాహకాల కొనసాగింపు, ఎమర్జ్ గ్లాస్ ఇండస్ట్రీస్ కు 39 కోట్ల పెట్టుబడి రాయితీ కల్పిస్తూ పరిశ్రమలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పర్యాట క రంగంలో కూడా తిరుపతిలో నాలుగు నక్షత్రాల నాంది హెరీటల్సు, బాపట్ల జిల్లాలోని పాండురంగాపురం బీచ్ లో యాగంటి ఎస్టేట్సుకు ప్రోత్సాహకాలు అందించేందుకు పర్యాటకశాఖ నిర్ణయించింది. అలాగే విశాఖలోని ఎండాడలో పివి ఆర్ హాస్పిటాలిటీస్ ద్వారా ఫైవ్ స్టార్ హెరీటల్కు భూమితోపాటు ప్రోత్సాహకాలు అందించేందుకు, మధురవాడలో మెగ న్ లీసర్స్ ద్వారా ఐదు నక్షతాల హెరీటల్, మెగా కన్వెన్షన్ సెంటర్కు ప్రోత్సాహకాలను, తిరుపతిలో ఒబరాయ్ హెరీట ల్ అభివృద్ధికి 20 ఎకరాల భూమిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారు.మినహా వాస్తవంగా అణచివేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడులు జరుగుతాయనే సమాచారంతో తనిఖీలు చేస్తున్న కేంద్రం ముందుగానే వాటిని ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇలాంటి సమయాల్లో మతాన్ని టార్గెట్ చేసుకుని ప్రచారం చేయడం వల్ల వైషమ్యాలు పెరుగుతున్నాయి మినహా ఉగ్రవాదం తగ్గదని చెప్పారు.. ఇప్పటికైనా కేంద్రం స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉగ్రవాద నివారణకు అవసరమైన సలహాలు సూచనలు తీసుకుని వాటిని అమలు చేయాలని కోరారు.మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తొలుత చెప్పిన ప్రభుత్వం ఎన్యుమరేషన్లో తగ్గించుకుంటూ వస్తోందని అన్నారు. వరి, అరటి, మొక్కజన్న, పసుపు వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో రైతుల సంఖ్యను తగ్గిస్తున్నారని తెలిపారు. గతంలో ఉచిత పంటల బీమా వల్ల రైతులకు ఉపయోగం కలిగందని, ప్రస్తుతం అది లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అలాగే సిసిఏ అనుసరిస్తున్న విధానం వల్ల పత్తిరైతులకు అన్యాయం జరుగుతోందని, నిబంధనలు మార్చాలని డిమాండు చేశారు. మొక్కజన్న రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులు అందరినీ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గురక పెడుతున్నారా?

## ఆరోగ్యానికి ముప్పు కలిగే అవకాశం - ఈ జాగ్రత్తలు పాటించాలని సూచన!



'గురక పెట్టి నిద్రపోతున్నాడు, ఎంత అదృష్టవంతుడో' అంటుంటారు చాలామంది. ఎందుకంటే.. గురకను గాఢనిద్రకు సూచనగా భావిస్తారు. డీప్ స్లీప్‌లో ఉన్నప్పుడు లైట్?గా గురకపెట్టే మాట నిజమే కానీ.. గురకలన్నీ మంచి నిద్రకు సూచిక కాదంటున్నారు నిపుణులు. ఇది "స్లీప్ అప్నియా" వల్ల వచ్చే గురక కావచ్చంటున్నారు! మరి, దీని ద్వారా ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం!

నిద్ర పోతున్నప్పుడు పై శ్వాస కోశ వ్యవస్థలో (ముక్కు నుంచి స్వరపేటిక వరకు) పాక్షికంగా అడ్డంకి తలెత్తినప్పుడు పుట్టుకొచ్చే చప్పుడే గురక. లోపలికి సుడి తిరుగుతూ వచ్చే గాలి ప్రవాహానికి అంగిలి, కొండనాలుక ప్రకంపించటం వల్ల ఇది పుట్టుకొస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇదేమీ ప్రమాదకరమైందని కాదని, పక్కవాళ్లకు మాత్రం ఇబ్బంది కలిగిస్తుందని పేర్కొంటున్నారు.

ఇది మాత్రం సాధారణమైన విషయం కాదని. ఇదొక తీవ్రమైన పరిస్థితిగా చెబుతున్నారు. దీని వల్ల నిద్రలో శ్వాస చాలాసార్లు ఆగిపోతుందని అధ్యయనం పేర్కొంది. నిద్రిస్తున్న సమయంలో ఎగువ శ్వాస ద్వారాలు మూసుకొనిపోవడం వల్ల కలిగే ఇబ్బందిని అబ్‌స్ట్రక్టీవ్ స్లీప్ ఆప్నియా అంటారు. గొంతులోని సున్నితమైన కండరాలు శ్వాసమార్గాన్ని అడ్డుకున్నప్పుడు ఈ పరిస్థితి సంభవిస్తుందంటున్నారు నిపుణులు. తద్వారా నిద్ర మధ్యలోనే శ్వాస హఠాత్తుగా ఆగిపోవడంతో ఆకస్మాత్తుగా మెలకవ వస్తుందని పేర్కొంటున్నారు. ఇలా శ్వాస సరిగా అందకపోవడంతో శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోతాయంటున్నారు. ఇది ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధి ఉన్నవారు నాణ్యమైన నిద్రపోలేరని చెబుతున్నారు. అయితే.. గురక పెట్టేవారందరికీ అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా (ఓఎస్‌వో) ఉన్నట్లు కాదంటున్నారు. ముక్కు రంధ్రాలు మూసుకుపోవడం, లేదంటే వేరే కారణాలతో కొందరిలో గురక వస్తుందంటున్నారు నిపుణులు. దీనివల్ల ఎలాంటి ప్రమాదమూ లేదంటున్నారు. కానీ, ఒక్కోసారి ఒత్తిడి, ఆందోళన వల్ల కూడా గురక వస్తుందని పేర్కొంటున్నారు.

గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి గురక వస్తే హార్ట్ స్ట్రోక్ వచ్చే అవకాశాలూ ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. అనారోగ్యాలతో సంబంధం లేకుండా హృదయ సంబంధ వ్యాధులకు గురక ఒక ప్రమాద కారకంగా ఉండవచ్చని జర్నల్ ప్రచురించింది. గురక మూలంగా శ్వాస సాఫీగా తీసుకోకపోవటం లేదా మొత్తానికే ఆగటం వల్ల రక్తంలో ఆక్సిజన్ మోతాదులు తగ్గుతాయంటున్నారు నిపుణులు. దీంతో డీఎన్‌ఏను దెబ్బతీసే కారకాలు పుట్టుకొస్తాయని చెబుతున్నారు. ఇవి డీఎన్‌ఏలో హానికర మార్పులకు కారణమవుతాయని తెలియజేస్తున్నారు. ఫలితంగా క్యాన్సర్ల ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇలా గురక పరోక్షంగా కొన్ని ఇతర ఆరోగ్య సమస్యలతోపాటు క్యాన్సర్ అభివృద్ధి చెందే ప్రమాదాన్ని పెంచుతుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి.

గురకను తేలికగా తీసుకోవద్దని, ఇది ఎముకలనూ కూడా దెబ్బతీస్తుందని నిపుణులు అంటున్నారు. నిద్రలో ఉన్నట్టుండి కాసేపు శ్వాస ఆగిపోయే మహిళలకు ఎముకలు విరిగే ముప్పు 2 రెట్లు ఎక్కువగా ఉంటుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. స్లీప్ అప్నియా శరీరంలో తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, వాపును ప్రేరేపిస్తుందని.. ఇది ఎముక విచ్ఛిన్నం, పునరుద్ధరణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుందని %ఝుతీఝుతీస నముఝశ్రీష్ర్రూబఎశ్రీఐంష్ట్రఐఅస్త్ర% పరిశోధకులు తెలిపారు. ఇది చివరికి ఎముక సాంద్రత స్థాయిలను తగ్గిస్తుందని, ఎముకలు విరిగిపోయే ప్రమాదాన్ని పెంచుతుందని, దంతాలు వదులుగా మారడానికి కూడా కారణమవుతుందని పేర్కొంది. కాబట్టి, గురక వస్తుంటే ఎముకల ఆరోగ్యం గురించి డాక్టర్?తో చర్చించటం మంచిదని సూచిస్తున్నారు.

ఆక్సిజన్ స్థాయిలు తగ్గిన ప్రతిసారీ శరీరం ఒత్తిడికి లోనై, రక్తపోటు పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇది అధిక రక్తపోటును మరింత తీవ్రతరం చేస్తుందని లేదా కొత్తగా రక్తపోటు రావడానికి కారణమవుతుందని చెబుతున్నారు. స్లీప్ అప్నియాకు సంబంధించిన గురక ప్రమాదకరమైన పగటిపూట మగతతో పాటు హృదయ సంబంధ సమస్యలు, అధిక రక్తపోటు, మధుమేహం, స్ట్రోక్, నిరాశ వంటి తీవ్రమైన ఆరోగ్య పరిస్థితులతో ముడిపడి ఉంటుందని అధ్యయనం పేర్కొంది.

స్లీప్ అప్నియా వల్ల కలిగే నిద్రలేమి, ఒత్తిడి హార్మోన్లు శరీరంలో ఇన్సులిన్ నిరోధకతను పెంచుతాయంటున్నారు నిపుణులు. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేదని, దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి మధుమేహం నియంత్రణ కోల్పోతుంది లేదా మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుందని పేర్కొంటున్నారు.

# పాదాల పగుళ్లు తగ్గట్లేదా?



శీతకాలంలో చాలామంది ఎదుర్కొనే ప్రధాన సమస్య పాదాలు, మడమల వద్ద చర్మం పొడిబారిపోయి పగుళ్లు ఏర్పడటం! దీనివల్ల నలుగురిలోకి వెళ్లాలంటే ఇబ్బంది పడుతుంటారు చాలామంది. అయితే, ఈ సమస్యకు ఇంటి చిట్కాలు మంచి పరిష్కార మార్గమంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! పాదాల పగుళ్లకు.. మురికి చేరడం, పొడి బారడం ముఖ్య కారణాలని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, రోజూ పాదాలను శుభ్రంగా కడుక్కోవాలని సూచిస్తున్నారు. కడిగిన తర్వాత మృదువైన వస్త్రంతో తుడిచి మాయిశ్చరైజర్ రాయాలని సూచిస్తున్నారు. సమస్య ఇబ్బందిగా ఉంటే.. టబ్?లో పాదాలు మునిగేలా గోరు వెచ్చని నీటితో నింపాలి. అందులో రెండు చెంచాల తేనె వేయాలి. పది పదిహేను నిమిషాలయ్యాక పగిలిన ప్రాంతాన్ని మృదువుగా రుద్దాలి. ఇలా చేస్తే సహజసిద్ధ మాయిశ్చరైజర్‌లా పని చేయడమే కాకుండా.. బ్యాక్టీరియాను దూరం చేస్తుందని నిపుణులు వివరిస్తున్నారు.

మడమల వద్ద పొడిబారిన చర్మానికి తిరిగి తేమనందించాలంటే తరచూ మాయిశ్చరైజర్ రాసుకోవాలట. రోజుకు కనీసం రెండుసార్లు పాదాలకు మాయిశ్చరైజర్ రాసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని మాయిశ్చరైజర్లలో యూరియా, సాలిసిలిక్ ఆమ్లం లేదా ఆల్ఫా హైడ్రాక్సీ ఆమ్లం ఉంటాయని, ఇవి చర్మాన్ని మృదువుగా చేసే ఏజెంట్లుగా పనిచేస్తాయని, ఇవి మృత చర్మాన్ని తొలగించడంలో సహాయపడతాయని అధ్యయనం పేర్కొంది. అలాగే, రాత్రి పడుకునే ముందు షియా బటర్ అప్లై చేసుకుంటే మేలని నిపుణులు సూచిస్తున్నారు.

ఓట్స్, తేనె, బాదం నూనె, పాలు, చక్కెర వీటిని కొద్ది మొత్తాల్లో తీసుకొని బరకగా ఉండేలా పేస్ట్ తయారుచేసుకోవాలని సూచిస్తున్నారు. దీన్ని మడమలపై అప్లై చేసి, కాసేపు మర్దన చేయాలని సూచిస్తున్నారు. 30 నిమిషాల తర్వాత కడిగేసుకొని, ఆపై కొబ్బరి నూనె రాసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మడమల్లో మృత చర్మం తొలగిపోయి మృదువుగా మారతాయని చెబుతున్నారు. రోజూ రాత్రి పడుకునే ముందు పసుపు-ఆలివ్ నూనె కలిపి తయారుచేసిన పేస్ట్‌ని మడమలకు పట్టించాలంటున్నారు నిపుణులు. ఆపై సాక్స్ వేసుకుంటే ఈ మిశ్రమం బెడ్‌షీట్స్‌కి అంటకుండా ఉంటుందని చెబుతున్నారు. ఇక ఉదయాన్నే కడిగేసుకోవాలని పేర్కొంటున్నారు. క్రమం తప్పకుండా రోజూ ఈ చిట్కా పాటిస్తే కొన్ని రోజుల్లోనే ఫలితం కనిపిస్తుందని తెలియజేస్తున్నారు. లేకపోతే పడుకునే ముందు పెట్రోలియం జెల్లీని పాదాలకు రాసుకొని కాసేపు మర్దన చేసుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల అది చర్మంలోకి బాగా ఇంకుతుందని, ఫలితంగా అక్కడి చర్మం మృదువుగా మారుతుందని తెలియజేస్తున్నారు. కొబ్బరి నూనె లేదా బాదం నూనెలో పసుపు కలిపి పగుళ్లున్న చోట లేపనంలా రాయాలంటున్నారు నిపుణులు. దీంతో వాపు, నొప్పి నుంచి త్వరగా ఉపశమనం కలుగుతుందని చెబుతున్నారు. రోజూ రాత్రి కొబ్బరినూనెతో మృదువుగా మర్దనా చేసినా ఫలితం ఉంటుందని సూచిస్తున్నారు. అయితే, మర్దన తర్వాత కాటన్ సాక్సు వేసుకుంటే మృదువుగా మారతాయని తెలియజేస్తున్నారు.

అలాగే, ఈ సీజన్‌లో బయటికి వెళ్లినప్పుడ సాక్సు ధరిస్తే మేలని సలహా ఇస్తున్నారు. అదే విధంగా.. మెత్తని, వదులైన పాదరక్షలకే ప్రాధాన్యమివ్వాలని అంటున్నారు. హీల్స్ వంటివి పాదాలపై ఒత్తిడిని పెంచుతాయని, దానికి చలిగాలులు తోడైతే పగుళ్లు మొదలవుతాయని పేర్కొంటున్నారు. కొబ్బరినూనె చర్మాన్ని తేమను అందిచడంతోపాటు చర్మ రుగ్మతల లాంటి లక్షణాలను మెరుగుపరుస్తుందని అధ్యయనం పేర్కొంది.

## ప్రధానమంత్రి మాతృవందన యోజనతో
# గర్భిణులకు లబ్ధి



**కాశీబుగ్గ, పతాకం న్యూస్:** గర్భిణులకు ప్రధానమంత్రి మాతృవందన యోజన పథకం కింద ఆర్థికసాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ప్రస్తుతం అంగన్‌వాడీ సిబ్బంది గ్రామాలతోపాటు పట్టణాల్లో సర్వే చేపడుతున్నారు. గర్భిణులు ఈ పథకంలో నమోదయితే తొలి కాన్పులో రూ.5వేలు, రెండో కాన్పులో రూ.6వేలు అందే అవకాశం ఉంది. జిల్లాలో 16 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటి పరిధిలో 3,358 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో మెయిన్ కేంద్రాలు 2,759 కాగా.. మినీకేంద్రాలు 599 ఉన్నాయి. 3,319 మంది కార్యకర్తలు, 2,690 మంది సహాయకులు పనిచేస్తున్నారు. వీరంతా ప్రధానమంత్రి మాతృత్వ యోజన పథకం కింద వివరాలు నమోదు చేస్తున్నారు. పథకం కింద గర్భిణీలు వివరాలు నమోదు చేసుకున్న ఐదు నెలల లోపు రూ.2వేలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సూచించిన సమయానికి టీకాలు వేయించుకొని వైద్య పరీక్షలు పూర్తిచేస్తే మరో రూ.2 వేలు, ప్రసవ సమయంలో మరో రూ.1000 అందిస్తారు. రెండో కాన్పులో ఆడబిడ్డ జన్మనిస్తే పుట్టిన మూడున్నరేళ్ల తరువాత రూ.6వేలను తల్లుల ఖాతాలో జమ చేస్తారు. గర్భిణులు ఈ పథకంలో నమోదు కావాలంటే ఆధార్, రేషన్ కార్డులతోపాటు బ్యాంకు ఖాతా పుస్తకం తప్పనిసరి. గర్భం దాల్చిన ప్రతిఒక్కరూ దగ్గర్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవాలని ఐసీడీఎస్ అధికారులు సూచిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా గర్భిణుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అక్టోబరు 31 వరకూ 23,464 దరఖాస్తులు వచ్చాయి. కానీ నవంబరు నాటికి 22,486 దరఖాస్తులు మాత్రమే నమోదయ్యాయి. అయితే సరైన సమాచారం, పత్రాలు ఇవ్వకపోవడంతో మిగిలిన దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. దరఖాస్తుదారులు సరైన పత్రాలు పొందుపరచాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# ఊపందుకున్న టిడ్కో ఇళ్ల పనులు



**భీమవరం, పతాకం న్యూస్:** పండుగ నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అప్పగించేందకు ప్రభుత్వం లక్ష్యాలు నిర్దేశించింది. మిగిలిన నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పనలో వేగం పెంచిది. రెండు రోజుల క్రితం టిడ్కో ఎండీ జిల్లాలో నిర్మాణ పనులు పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తాడేపల్లిగూడెంలో వచ్చేనెల 15 లోపు, భీమవరం, పాలకొల్లు ఇళ్లను మార్చి 31లోపు పూర్తి చెయ్యాలని నిర్మాణ ఏజెన్సీలకు గడువు విధించారు. జిల్లాలోని మూడు పట్టణాల్లో క్షేత్రస్థాయిలో టిడ్కో ఇళ్లను ఎండీ కె.సునీల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఆయన పర్యటన అనంతరం సీవరేజ్ ట్రిట్‌మెంట్ ప్లాంట్‌లను పూర్తిచేసే పనిలో ఉన్నారు. మరోవైపు టిడ్కో ఇళ్ల అంతర్గత పనులను పూర్తి చేసేలా ఏజెన్సీలకు బాధ్యతలు అప్పగించింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే తొలివిడతగా భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. నిర్మాణాలు తుది దశకు చేరుకోగా ప్రభుత్వం మార డంతో తర్వాత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. పూర్తయిన ఇళ్లను అప్పగిం చడంలో కూడా జాప్యం చేసింది.. బ్యాంకు రుణాలు వంజూరుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. ప్రతిబంధకాలను అధిగమించి ఇళు అప్పగించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయడంతో ఏజెన్సీలు కూడా పనులను పూర్తి చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి.

జిల్లాలో టిడ్కో గృహ లబ్ధిదారులకు ప్రైవేట్ బ్యాంకులు రుణాలు మంజూరు చెయ్యడంలేదు. ఒక్కొక్క ఇంటికి చదరపు అడుగులను బట్టి రూ.3.15 లక్షల నుంచి రూ 3.30 లక్షల వరకు రుణాలు ఇవ్వాల్సి ఉంది. జిల్లాలో దాదాపు 4వేల మందికి ఇప్పటి వరకు రుణాలు కల్పించలేదు. రుణాల మంజూరుపై కలెక్టర్ నాగరాణి పలు పర్యాయాలు బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించారు. రుణాల మంజూరు బాధ్యతను అప్పట్లో మెప్మాకు అప్పగించారు. మెప్మాలోని స్వయం సహాయక సంఘాల్లోని వారికి ఇళ్లు మంజూరైతే వాణిజ్య బ్యాంకుల్లో రుణం రానివారికి మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేయిస్తున్నారు. ప్రైవేటు బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించి రుణ మంజూరుకు చర్యలు చేపడుతున్నారు.

తాడేపల్లిగూడెంలో 5376 టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందించాల్సి ఉంది. ఇప్పటి వరకు 4256 ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించారు. మిగిలిన 1120 ఇళ్లు త్వరితగతిన పూర్తి చేసి వచ్చే నెల 15 లోపు లబ్ధిదారులకు సంక్రాంతి కానుకగా అందించాలనే లక్ష్యంతో పనులు చేపడుతున్నారు.భీమవరంలో టిడ్కో ఇళ్లను మార్చిలోగా ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. వాస్తవంగా 8352 ఇళ్లు లబ్ధిదారులకు అందించాల్సి ఉండగా ఇప్పటివరకు 1984 ఇళ్లను మాత్రమే అందించారు. 6368 ఇళ్లను అప్పగించాల్సి ఉంది. ఎస్‌టీపీ నిర్మాణం వెనకబడడంతో కొంత జాప్యం జరిగింది. పాలకొల్లులో 6144 ఇళ్లకు 2592 ప్లాట్లు అందించారు.ఇంకా 3552 నిర్మించాల్సి ఉంది. మార్చికి అందించేలా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

భీమవరంలో టిడ్కో ఇళ్ళతోపాటు దాదాపు 7 ఏళ్ల తరువాత 5ఎంఎల్‌డి సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ) నిర్మాణం పూర్తి చేసుకుంది. దాదాపు రూ9.50 కోట్లతో నిర్మాణం పూర్తి కావడంతో ట్రయల్ రన్ పూర్తిచేశారు. మరోసారి ట్రయల్ రన్ అనంతరం జనవరి నెలాఖారులోగా వినియోగంలోకీ తీసుకురానున్నారు. ప్రస్తుతం ఉంటున్న లబ్ధిదారులు, రాబోయే లబ్ధిదారులకు మురుగు సమస్య తీరనుంది. కాలనీ పైపులైన్ ఎస్‌టీపీకి అనుసంధానం చేయాల్సి ఉంది.




## మూడో టీ20లో దక్షిణాఫ్రికాపై
# టీమిండియా విజయం



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీసలో టీమిండియా మరోసారి ఆధిపత్యం ప్రదర్శించింది. ఆదివారం జరిగిన మూడో టీ20లో బౌలర్లు విశేషంగా రాణించడంతో 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. దీంతో ఈ సిరీసలో 2–1తో ముందంజ వేసింది. నాలుగో టీ20 బుధవారం లఖ్‌నవూలో జరుగుతుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ మార్‌క్రమ్ (46 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 61) అర్ధసెంచరీ సాధించగా.. ఫెరీరా (20), నోకియా (12) రెండంకెల స్కోర్లు సాధించిన మరో ఇద్దరు ఆటగాళ్లు. ఆ తర్వాత ఛేదనలో భారత్ 15.5 ఓవర్లలో 3 వికెట్లకు 120 పరుగులు చేసి నెగ్గింది. అభిషేక్ (18 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 35), గిల్ (28), తిలక్ (25 నాటౌట్) రాణించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా అర్ష్‌దీప్ (2/13) నిలిచాడు. మరోవైపు పేసర్ బుమ్రా వ్యక్తిగత కారణాలరీత్యా ముంబైకి వెళ్లగా, స్పిన్నర్ అక్షర్ అనారోగ్యంతో మ్యాచ్‌కు దూరమయ్యాడు. వీరి స్థానాల్లో హర్షిత్, కుల్దీప్ భారత జట్టులోకి వచ్చారు.

స్వల్ప ఛేదన.. పైగా మంచు ప్రభావం. దీంతో భారత ఓపెనర్లు కసిదీరా బంతిని బాదేస్తూ చకచకా లక్ష్యాన్ని కరిగించారు. మధ్య ఓవర్లలో సఫారీ బౌలర్లు ప్రభావం చూపినా ఫలితం లేకపోయింది. తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన అభిషేక్ తన ఉద్దేశాన్ని చాటగా.. అటు ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడిన గిల్ సైతం ధాటిని కనబర్చాడు. అయితే ఖాతా తెరువకముందే అతడిని అంపైర్ ఎల్బీగా ప్రకటించగా.. రివ్యూ కోరి బతికిపోయాడు. యాన్సెన్ వేసిన బంతి ముందుగా బ్యాట్‌కు టచ్ అయినట్టు తేలింది. ఈ అవకాశాన్ని సొమ్ము చేసుకుంటూ ఆ తర్వాత బౌండరీలతో చెలరేగాడు. అటు అభిషేక్ ప్రతీ బంతిని బాదడమే లక్ష్యంగా దూసుకెళ్లాడు. అయితే ఆరో ఓవర్‌లో అతడి క్యాచ్‌ను కవర్స్ నుంచి వెనక్కి పరిగెడుతూ మార్‌క్రమ్ అద్భుతంగా పట్టేశాడు. దీంతో తొలి వికెట్‌కు 60 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. వచ్చీ రావడంతోనే తిలక్ రెండు ఫోర్లు బాదడంతో పవర్‌ప్లేలో జట్టు 68/1 స్కోరుతో నిలిచింది. అయితే ఆ తర్వాత సఫారీ బౌలర్లు కట్టడి చేయడంతో పరుగులు నెమ్మదించాయి. షాట్లు ఆడేందుకు ఇబ్బందిపడిన గిల్‌ను 12వ ఓవర్‌లో యాన్సెన్ బౌల్డ్ చేశాడు. దీంతో రెండో వికెట్‌కు 32 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక కెప్టెన్ సూర్య (12) రెండు వరుస ఫోర్లతో ఊపు చూపినా మరో భారీ షాట్‌కు వెళ్లి బార్ట్‌మన్‌కు దొరికిపోయాడు. అప్పటికి 32 బంతుల్లో 9 రన్స్ కావాల్సి ఉండడంతో దూబే (10 నాటౌట్) 6,4తో మరో 25 బంతులుండగానే భారత్ మ్యాచ్‌ను ముగించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు తొలి ఓవర్ నుంచే కష్టాలు ఆరంభమయ్యాయి. కొత్త బంతితో ఇరువైపులా స్వింగ్‌ను రాబట్టిన పేసర్లు అర్ష్‌దీప్, హర్షిత్ అదరగొట్టారు. అటు స్పిన్నర్లు సైతం విశేషంగా రాణించడంతో 8 మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. అయితే కెప్టెన్ మార్‌క్రమ్ ఒక్కడే నిలబడి కాస్త పరువు కాపాడాడు. కానీ మరో ఎండ్‌లో సఫారీ బ్యాటర్లు ఇలా వచ్చి అలా వెళ్లారు. ఓపెనర్ హెన్‌డ్రిక్స్ (0)ను తొలి ఓవర్‌లోనే పేసర్ అర్ష్‌దీప్ అవుట్ చేశాడు. ఇక హర్షిత్ తన వరుస ఓవర్లలో మరో ఓపెనర్ డికాక్ (1), బ్రెవిస్ (2)ను అవుట్ చేయడంతో 7 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. అటు మార్‌క్రమ్ ఓపిగ్గా క్రీజులో నిలిచి బౌలర్లను ఎదుర్కొంటున్నా అతడికి సహకారమే కరువైంది. నాలుగో వికెట్‌కు 23 పరుగులు జత చేశాక స్టబ్స్ (9) వెనుదిరిగాడు. ఆ తర్వాత బాష్ (4) కూడా నిరాశపర్చగా.. ఫెరీరా కాసేపు మార్‌క్రమ్‌కు అండగా నిలిచాడు.

## నేను ఫామ్ కోల్పోలేదు: సూర్యకుమార్ యాదవ్




టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్.. గత కొంత కాలంగా పేలవ ప్రదర్శన చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా సౌతాఫ్రికాతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లోనూ వరుస మూడు మ్యాచుల్లో విఫలమయ్యాడు. కెప్టెన్ ఫామ్‌పై అభిమానులతో పాటు క్రికెట్ మాజీలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ టీ20ల్లో 21 ఇన్నింగ్స్ ఆడిన సూర్య.. ఒక్క హాఫ్ సెంచరీ చేయలేకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధర్మశాలలో జరిగిన మూడో టీ20లోనూ సూర్య 12 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. అయితే తన ఫామ్‌పై మ్యాచ్ అనంతరం స్పై స్పందించాడు. 'నేను నెట్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాను. పరుగులు రాబట్టేందుకు నా నియంత్రణలో ఉన్న ప్రతిదాన్నీ నేను ప్రయత్నిస్తున్నాను. రన్స్ ఎప్పుడు రావాలో అప్పుడే కచ్చితంగా వస్తాయి. నేను కూడా నా బ్యాట్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ కోసం ఎదురు చూస్తున్నా. నేను పరుగులు చేయడం లేదు అనే మాట వాస్తవం.. కానీ నేను ఫామ్ మాత్రం కోల్పోలేదు. త్వరలోనే మంచి నాక్ ఆడతాననే నమ్మకం నాకుంది' అని సూర్య వివరించాడు. మూడో టీ20 విజయంపై సూర్య మాట్లాడాడు. 'ఈ ఆట మనకు చాలా విషయాలు నేర్పుతుంది. గత మ్యాచ్ ఓటమి తర్వాత ఎలా పుంజుకుంటామనేదే కీలకం. పక్కా ప్రణాళికలతోనే సిద్ధమై విజయం సాధించాం. కటక్‌లో చేసిన పనులనే మళ్లీ చేయడానికి ప్రయత్నించాం. ఫలితం మాకు అనుకూలంగా వచ్చింది. ముల్లాన్‌పుర్ పరాజయం నుంచి చాలా విషయాలు నేర్చుకున్నామన్నారు.




### అనుకున్న సమయానికే థియేటర్స్‌లోకి రానున్న

# ప్రభాస్ 'ది రాజాసాబ్'



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'రాజా సాబ్' సినిమా విడుదల తేదీపై గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ చిత్రం వాయిదా పడుతుందంటూ వస్తున్న ఊహాగానాలకు చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఫుల్‌స్టాప్ పెట్టింది. ముందుగా ప్రకటించినట్లే జనవరి 9న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్లు స్పష్టం చేసింది.

ప్రభాస్, మారుతి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, ప్రభాస్ ఇతర పాన్-ఇండియా ప్రాజెక్టులైన 'సలార్', 'కల్కి' చిత్రాల వల్ల 'రాజా సాబ్' షూటింగ్, విడుదల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. దీంతో సినిమా విడుదలపై అనిశ్చితి నెలకొంది. ఇటీవల జనవరి 9న విడుదల చేయనున్నట్లు ప్రకటించినా, సంక్రాంతికి పోటీ ఎక్కువగా ఉండటంతో మళ్లీ వాయిదా పడే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో, 'మౌగ్లీ' సినిమా సక్సెస్ మీట్‌లో పాల్గొన్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రతినిధులు 'రాజా సాబ్' విడుదల తేదీపై అధికారికంగా స్పష్టత ఇచ్చారు. ఎలాంటి మార్పులూ లేకుండా అనుకున్న తేదీకే సినిమా వస్తుందని ధృవీకరించారు. ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానుల్లో నెలకొన్న ఆందోళన తొలగిపోయింది. విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజా ప్రకటనతో, 'రాజా సాబ్' సంక్రాంతికి ముందే సందడి చేయడం ఖాయమైంది.

# పవన్ పాటకు వ్యూస్ వెల్లువ...




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' పాట యూట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన ఈ పాట, కేవలం 15 గంటల్లోనే 25 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి రికార్డుల దిశగా దూసుకెళుతోంది. ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో కొనసాగుతున్న ఈ పాటను సంగీత ప్రియులు రిపీట్ మోడ్‌లో వింటున్నారు.

విడుదలైన కొద్ది సమయంలోనే 13 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించడం పవన్ కల్యాణ్ క్రేజ్‌కు నిదర్శనమని అభిమానులు భావిస్తున్నారు. ఈ వేగంతో 24 గంటల్లో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో, టాలీవుడ్‌లో తొలి 24 గంటల్లో అత్యధిక వ్యూస్ సాధించిన పాటల జాబితాపై చర్చ మొదలైంది. ప్రస్తుతం ఈ జాబితాలో రామ్ చరణ్ సినిమాలోని 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో అగ్రస్థానంలో ఉంది. 'పుష్ప 2' చిత్రంలోని 'కిసిక్' పాట 27.19 మిలియన్ వ్యూస్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఈ రికార్డును అధిగమించాలంటే 'దేఖ్ లేంగే సాలా' పాట మిగిలిన సమయంలో మరో 10 మిలియన్ల వ్యూస్ సాధించాల్సి ఉంటుంది. మరి పవన్ పాట ఈ ఫీట్‌ను అందుకుని కొత్త చరిత్ర సృష్టిస్తుందా లేదా అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.






# 'ప్రేమలు' బ్యూటీతో సూర్య సినిమా.. షూటింగ్ పార్ట్ పూర్తి చేసిన టీమ్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తోంది. సూర్య 46వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను ఈ ఏడాది మే నెలలో హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లాప్ కొట్టి సినిమాను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. మలయాళంలో 'ప్రేమలు' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. బాలీవుడ్ నటి రవీనా టాండన్, సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

'సూరారై పోట్రు' తర్వాత సూర్యతో మళ్లీ పనిచేస్తున్నానని, ఆ సినిమా ఆల్బమ్ ఎంత స్పెషల్‌గా నిలిచిందో, ఈ సినిమా ఆల్బమ్ కూడా అంతే ప్రత్యేకంగా ఉంటుందని జీవీ ప్రకాశ్ గతంలోనే ధీమా వ్యక్తం చేశారు. నిమిష్ రవి సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈ చిత్రాన్ని 2026 వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**